


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ గురువారం 28, నవంబర్ 2024 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-

# ఇక.. కవిత 2.0



**మన భారత రాజకీయాలను చూస్తే, జాతీయ పార్టీల్లోను, ప్రాంతీయ పార్టీల్లో జైలుకు వెళ్లిన రాజకీయ నేతలు సక్సెస్ ఫుల్ పొలిటీషియన్ అయినట్లు తెలుస్తోంది. అవినీతి ఆరోపణలు ఎంతగా వచ్చినా జైలుకు వెళ్లి ఊచలు లెక్కపెట్టిన రాజకీయ నేతల లెక్క చూస్తే అతి స్వల్పం.** రాజకీయాల్లో హత్యలుండవు, ఆత్మహత్యలే ఉంటాయన్న నానుడి మనకు తెలిసిందే. రాజకీయాల్లో అరెస్టులే ఉంటాయి తప్ప జైలుకెళ్లడాలు అరుదు. అలా వెళ్లారంటే పొలిటికల్ ఈక్వేషన్ కుదరనట్లే. జైలుకు పంపే సర్కార్‌కు, వెళ్లే వారికి మధ్య పొలిటికల్ అండర్ స్టాండింగ్ ఇంపార్టెంట్ అన్నది తెలిసిందే. అందుకే గత ప్రభుత్వాల హాయంలో జరిగిన కుంభకోణాలు, వాటి వెనుక ఉన్న పొలిటికల్ లీడర్స్ శాశ్వతంగా జైలుకు వెళ్లిన ఉదంతాలు తక్కువే. రాజకీయాలు పూల బాట మాత్రమే కాదు. ముళ్ల బాట కూడా. అధికారంలోకి రావాలంటే చెమటోడ్చాల్సిందే. ఎడిటర్ అనిల్ కుమార్:

ఎత్తుకు పైఎత్తులు వేయాల్సిందే. వ్యూహానికి ప్రతి వ్యూహం పన్నాలి. ఎదురు దెబ్బ తగిలితే సమయం కోసం వేచి చూడాలి. గెలుపు కోసం ఎత్తు పల్లాలు దాటాలి, కష్టనష్టాలు అనుభవించాలి. చదరంగంలో పావులు కోల్పోయినంత మాత్రాన ఓటమి కాదు. పావులు ఉన్నంత మాత్రాన గెలుపు కాదు. చివరి వరకు ఎవరు పోరాటం చేస్తారో వారే విజేత. అందుకే రాజకీయాన్ని చందరంగంతో పోల్చి చెప్తారు పొలిటికల్ ఎక్స్ పర్ట్. ఇప్పుడు అదే రీతిలో ఎమ్మెల్సీ కవిత కెరీర్ రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టారా అన్న ప్రశ్న తలెత్తుతోంది. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కుమార్తెగా కల్వకుంట్ల కవిత రాజకీయ రంగ ప్రవేశం చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఆమె తనకంటూ ప్రత్యేక గుర్తింపు కోసం తెలంగాణ జాగృతి అనే సంస్థ ప్రారంభించారు.

-మిగతా 2లో

# యాసంగి వచ్చింది.. రైతు బంధు ఎక్కడ?

- ౦వంత్‌ను నిలదీసిన కెటిఆర్
- రుణం తీరక, కొత్త రుణం లేక, అప్పు పుట్టక రైతన్న ఆగం
- పజాపాలనలో రూ.20 వేల కోట్ల రైతు భరోసాకు మంగళం
- రూ.31వేల రుణమాఫీ అని.. 17 వేల కోట్లతో సరిపెడతారా
- పింఛన్ కోసం పండుటాకులు విలవిల
- పైసలు కోసం వృద్ధులు ధర్నా
- సీనియర్ సిటిజెన్లపై కనికరం లేని రేవంత్ సర్కార్
- ఎక్స్ వేదికగా కెటిఆర్ నిలదీత

అక్షరవిజేత, హైదరాబాద్

వానాకాలం పోయి-మళ్లీ యాసంగి వచ్చింది..రైతు బంధు ఎక్కడా? అంటూ కేటీఆర్ నిలదీశారు. యాసంగి పోయి - వానాకాలం వచ్చిందని వానాకాలం పోయి-మళ్లీ యాసంగి వచ్చిందని కాంగ్రెస్ పై మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. నాడు గల్లా ఎగరేసిన రైతు-నేడు నేలచూపులు చూస్తున్నాడని నాడు ఆత్మవిశ్వాసంతో అడుగులు వేసిన రైతన్న నేడు ఆత్మన్యూనతతో తండ్లాడుతున్నడని మండిపడ్డారు. రుణం తీరక,కొత్త రుణం లేక, అప్పు పుట్టక రైతన్న ఆగమైతుండని రైతుభరోసా మీద

-మిగతా 2లో



# మళ్లీ గులాబీ గూటికి ఆరూరి రమేష్



అక్షరవిజేత,వరంగల్ బ్యూరో:

బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ మళ్లీ పార్టీ మారతారనే ప్రచారం జరుగుతోంది. అరూరి తిరిగి బీఆర్ఎస్ బాట పడుతున్నారనే ప్రచారం జరుగు తోంది. బీజేపీ కార్యక్రమాల్లో ఆయన పెద్దగా పాలుపంచుకోకపోవడం ఈ ప్రచారానికి ఊతం ఇస్తున్నాయి. దాదాపు పదేళ్ల పాటు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా కొనసాగి, ఎంపీ ఎలక్షన్స్ కు ముందు బీజేపీలో చేరిన వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ మళ్లీ యూటర్న్ తీసుకోబోతున్నారా? కాషాయ కండువా వదిలి మళ్లీ కారు ఎక్కనున్నారా? వర్ధన్నపేట నియోజకవర్గంలో ఇప్పుడు ఇదే చర్చ జోరుగా నడుస్తోంది. బీజేపీ నుంచి లోక్ సభ బరిలో నిలిచిన ఆయన.. ఆ ఎన్నికల్లో ఓటమి తరువాత ఎక్కడా సరిగా కనిపించకపోవడం, పార్టీ కార్యక్రమాల్లోనూ పెద్దగా పాలుపంచుకోకపోవడం ఆయన పార్టీ మారబోతున్నారనే ప్రచారానికి కారణం అయ్యాయి. దీంతో మళ్లీ ఆయన బీఆర్ఎస్ కండువా కప్పుకోబోతున్నారనే చర్చకు దారితీశాయి. అధికారికంగా అరూరి నుంచి ఎలాంటి ప్రకటనవెలువడకపోయినా స్థానిక

-మిగతా 2లో




# 1899 బడుల్లో జీరో ఎన్‌రోల్‌మెంట్

అక్షరవిజేత,హైదరాబాద్ :

రాష్ట్రంలో పాఠశాలల్లో ఉపాధ్యాయుల గణాంకాలపై తెలంగాణ సర్కారు ఫోకస్ పెట్టింది. బడిలో పిల్లలకు ఉన్న టీచర్లకు పొంతన ఉందా లేదా అనే దానిపై విద్యాశాఖ అధికారుల ఆరా తీయగా సంచలన విషయాలు బయటపడ్డాయి. ఈ ఏడాది విద్యాసంవత్సరంలో దాదాపు 2 వేల పాఠశాలల్లో ఒక్క స్టూడెంట్ కూడా చేరలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. విద్యాశాఖ అధికారుల లెక్కల ప్రకారం రాష్ట్రంలో2024-25 సంవత్సరానికి గాను 1899 బడుల్లో జీరో ఎన్‌రోల్‌మెంట్ నమోదైంది. ఈ పాఠశాలల్లో అప్పటికే 580 మంది టీచర్లు ఉన్నారు. ఎవరైనా స్టూడెంట్స్ చేరకపోతారా అని ఎదురుచూసిన విద్యాశాఖకు నిరాశ ఎదురుకాగా పిల్లలు లేని స్కూల్స్‌లో టీచర్లు ఏం చేస్తారని వారిని ఇతర స్కూల్స్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు.తెలంగాణలో మొత్తం 26,101 పాఠశాలలు ఉన్నాయి. ఈ ఏడాది విద్యార్థుల బడిబాట తర్వాత ఏ స్కూల్‌లో ఎంతమంది చేరారు. ఎంతమంది స్టూడెంట్స్ ఉన్నారు అనే లెక్కలు అధికారులు తీశారు. 1899 పాఠశాలల్లో ఒక్కరు కూడా చేరలేదు. ఇందులో 1818 ప్రాథమిక పాఠశాలలు కాగా.. 48 యూపీఎస్, 33 హైస్కూల్స్ ఉన్నాయి. పదిమందిలోపే పిల్లలున్న పాఠశాలలు 4 వేల 314 ఉన్నాయి. అందులో 3326 మంది టీచర్లు పాఠాలు

-మిగతా 2లో



వివరాలు 2లో..

# విద్యార్థుల... ప్లేట్లలో విష ఆహారం

- ప్రభుత్వ వైఫల్యమేనంటూ బండి ఆగ్రహం
- ప్రభుత్వం నిర్లక్ష్యమేనంటూ కేంద్ర మంత్రి బండి ఫైర్
- ఫుడ్ పాయిజినింగ్ వారసత్వంగా బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌కు
- మార్పు అంటు అధికారంలోకి వచ్చి మోసం చేసిన రేవంత్

# నాలుగు జిల్లాల్లో ఆరెంజ్ అలెర్ట్

అక్షరవిజేత,హైదరాబాద్ బ్యూరో:

చలితో తెలంగాణ గజగజ వణికిపోతోంది. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. 4 జిల్లాల్లో 10 డిగ్రీల లోపే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరో రెండు రోజులు ఇదే పరిస్థితి ఉండొచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది. పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.తెలంగాణలో ఉష్ణోగ్రతలు మరిత తగ్గాయి. నాలుగు జిల్లాల్లో 10 డిగ్రీల లోపే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో అత్యల్పంగా 8.3 డిగ్రీల సెల్సియస్ నమోదయింది. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 8.8 డిగ్రీలు నమోదయింది. సంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లోని కొన్ని మండలాల్లో 10 డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రంగారెడ్డి, కామారెడ్డి, వికారాబాద్, ఆసిఫాబాద్, నిజామాబాద్, సిరిసిల్ల, సిద్దిపేట, నిర్మల్, జిల్లాల్లోని పలు మండలాల్లో 11 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలంగాణ లోని చాలా జిల్లాల్లో 15 డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరో రెండు రోజులు ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. చలి తీవ్రత పెరిగిన నేపథ్యంలో.. వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. మరో 2 రోజులు చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందని స్పష్టం చేసింది. ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో కొన్ని మండలాల్లో 10 డిగ్రీల లోపు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని అధికారులు వెల్లడించారు. ఆ జిల్లాలకు ఆరేంజ్ అలర్ట్ జారీ చేశారు. మరో 30 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ అయ్యింది. చలికాలంలో వృద్ధులు ఆరోగ్యంపై దృష్టి సారించాలని వైద్యులు సూచిస్తున్నారు. జలుబు, దగ్గు, ఆస్తమా వంటి వ్యాధుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్లు, హృద్రోగ సమస్యలు వచ్చే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు. చల్లటి వాతావరణంలో కీళ్లనొప్పులు పెరుగుతాయని.. వైరల్ ఫ్లూ ఎక్కువగా వ్యాప్తి చెందుతుందని అంటున్నారు. వృద్ధులకు రక్త ప్రసరణ మందగించి గుండె జబ్బులు పెరిగే ప్రమాదముంది. ఈ సమయంలో వేడినీళ్లు తాగాలని సూచిస్తున్నారు. చలికాలంలో ఇన్ఫెక్షన్లు, సీజనల్ వ్యాధుల ప్రమాదం ఎక్కువగా ఉంటుందని డాక్టర్లు చెబుతున్నారు. పిల్లలపై వీటి ప్రభావం ఎక్కువగా పడే అవకాశం ఉంది. ఈ కాలంలో చిన్నారులకు జలుబు, దగ్గు, జర్వం లాంటివి వచ్చే రిస్క్ ఎక్కువ ఉంటుంది. అందుకే పిల్లలు ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా చలికాలంలో వారి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు.పిల్లలను చలి నుంచి రక్షించి వారి శరీరం వెచ్చగా ఉండేలా జాగ్రత్త తీసుకోవాలి. ఉన్ని స్వెటర్లు తప్పనిసరిగా వేయాలి. చలితీవ్రత ఎక్కువగా ఉండే చేతులకు గ్లవ్స్, కాళ్లకు సాక్స్ వేయాలి. బయటికి వెళితే షూ వేయాలి. పిల్లల శరీరానికి నేరుగా చల్లగాలి తగలకుండా చూసుకోవాలి. పిల్లల శరీరంలో వెచ్చదనం తగ్గితే జ్వరం వచ్చే ప్రమాదం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.

# 1899 బడుల్లో జీరో ఎన్‌రోల్‌మెంట్

చెబుతున్నారు. ఒక స్టూడెంట్ నుంచి 10 మంది వరకు ఉన్న పాఠశాలలు 2415 , 2746 టీచర్లు పని చేస్తున్నారు.మారుమూల గ్రామాల్లో సైతం ప్రైవేటు పాఠశాలల వైపు పేరేంట్స్ మొగ్గు చూపుతుండటంతో ఎన్ రూల్‌మెంట్ తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. రాష్ట్రంలో హైస్కూల్స్‌లో స్టూడెంట్స్ తక్కువగా ఉన్నా విద్యాప్రమాణాలపై ఎఫెక్ట్ పడకుండా ఉండటం కోసం సబ్జెక్టులకు సరిపడా టీచర్స్‌ను కొనసాగిస్తున్నారు.

**వివరాలు ఇలా:**

ఒక్కరే స్టూడెంట్ ఉన్న హైస్కూళ్లు 53, పనిచేసే టీచర్లు 51

ఇద్దరు స్టూడెంట్స్ ఉన్న హైస్కూళ్లు 142, పనిచేసే టీచర్లు 128

పది వరకూ పిల్లలున్న హై స్కూళ్లు 9, పని చేసే టీచర్లు 45

రాష్ట్ర వ్యాప్తంగా 50 మందికి పైగా స్టూడెంట్లున్న స్కూళ్లు 9,963 ఉండగా.. వాటిలో 4313 ప్రైమరీ, 1532 యూపీఎస్, 4118 ప్రైమరీ స్కూళ్లున్నాయి. వీటిలో 75,023 మంది టీచర్లు పనిచేస్తున్నారు. ప్రతి స్కూల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అధికారులు టీచర్లను అలాట్ చేస్తున్నారు. అయితే ప్రైమరీ స్కూళ్లే కాదు.. హైస్కూళ్లు కూడా జీరో ఎన్రోల్మెంట్ ఉండగా, సింగిల్ డిజిట్ స్కూల్‌లు కూడా ఉండటం కొంత ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

# యాసంగి వచ్చింది.. రైతు బంధు ఎక్కడ?

వేసిన మంత్రివర్గ ఉపసంఘంలో మాత్రం చలనం లేదని ఆగ్రహించారు.రెండు విడతలుగా రూ.20 వేల కోట్ల రైతుభరోసా ఎగ్గొట్టి రూ.31 వేల కోట్ల రుణమాఫీ అని ప్రకటించి రూ.17 వేల కోట్ల రుణమాఫీ చేసి తాంబూలాలు ఇచ్చాం తన్నుక చావండి అంటున్నారని నిప్పులు చెరిగారు. రూ.15 వేల రైతుభరోసా కోసం రైతులు, కౌలురైతులు ఎదురుచూస్తున్నారు%ౌ% రూ.12 వేల రైతుభరోసా కోసంరైతుకూలీలు ఎదురుచూస్తున్నారని గుర్తు చేశారు. రెండు పంటలకేనా రైతుబంధు ? మూడో పంటకు ఇవ్వరా అని అధికారం కోసం బీరాలు పలికింద్రు అంటూ చురకలు అంటించారు.

**పింఛన్ల కోసం పండుటాకుల ధర్నా**

నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో వృద్ధులు పింఛన్ల కోసం రోడ్డెక్కడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెల పింఛన్ల పంపిణీలో జాప్యం జరుగుతుందని వృద్ధులు ధర్నాకు దిగారు. సమయానికి పింఛన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నాపై కేటీఆర్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. ఇలా అవుతుందని ఎవరు అనుకోలేదు. తెలంగాణాలో పింఛన్ల కోసం వృద్ధులు రోడ్డెక్కుతారని, టంచన్‌గా అకౌంట్లో పడే పైసలు ఆగిపోతాయని ఎవరూ అనుకోలేదని అన్నారు. మూసీ సుందరీకరణ కోసం లక్షా యాభై వేల కోట్లు వెదజల్లి%ౌ% కనికరం లేకుండా వృద్ధుల పెన్షన్ డబ్బులను ఆపుతారని ఎవరనుకున్నారు? అని కేటీఆర్ నిలదీశారు. మందుబిళ్లల కోసం కొడుకులు , కోడళ్ల దగ్గర చేయిచాచే అవసరమే లేని రోజుల నుంచి మళ్లీ వేడుకునే 'మార్పు' వస్తుందని ఎవరనుకున్నారు? అని తెలిపారు. అణువణువునా కర్కశత్వాన్ని నింపుకున్న ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా ఇక్కట్లే ఉంటాయని ఎవరనుకున్నారు? అని ఆవేదన వ్యక్తం చేశారు. మార్పు ఇంత మోసగిస్తుందని ఎవరనుకున్నారు? అంటూ కేటీఆర్ మండిపడ్డారు.

# విద్యార్థుల...ప్లేట్లలో విష ఆహారం

అక్షరవిజేత,హైదరాబాద్ :

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకుల విద్యార్థులు కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురవుతున్న ఘటనలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఇప్పటికీ తమ ప్లేట్లలో విషమే తింటున్నారని ధ్వజమెత్తారు. ఈ మేరకు బుధవారం సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఫుడ్ పాయిజనింగ్ అనేది చేదు వారసత్వంగా వచ్చిందని సంచలన ఆరోపణలు చేశారు.మార్పు తీసుకువస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది తప్పా.. పిల్లల దుస్థితిలో ఎలాంటి మార్పు తీసుకురాలేకపోయిందని ధ్వజమెత్తారు. ఈ పరిస్థితికి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం మాత్రమే కాదని, ఆ పార్టీ నమ్మక ద్రోహనికి నిదర్శనం అని విమర్శించారు. రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ ఘటనలు పెరుగుతుంటే ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.

# ఇక కవిత 2.0

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలపై తెలంగాణ ప్రజల్లో ఓ చైతన్యం తీసుకురావడం ఆ సంస్థ ముఖ్య ఉద్దేశం. ఉద్యమంలో బతుకమ్మ పండుగను ఓ ఆయుధంగా కవిత వాడారు. మహిళల్లో పండుగ సంప్రదాయాలతోపాటు తెలంగాణ ఉద్యమ ఆకాంక్షపై నినదించేలా బతుకమ్మ పండుగను ఉపయోగించుకున్నారు. తద్వారా అప్పటి ఉద్యమ రాజకీయాల్లో తన ప్రత్యేకత చాటుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు కవిత. అప్పటి టీఆర్ఎస్, అదే రీతిలో తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన ఉద్యమ కార్యాచరణలో ముందున్నారు. అప్పటి ప్రభుత్వం పెట్టిన పలు ఉద్యమ కేసుల్లో నిందితురాలిగా ఉన్నారు. ఆ తర్వాత ఎంపీగా , ఎమ్మెల్సీగా పదవులు పొంది ప్రజా ప్రతినిధిగా పని చేశారు. కొన్ని కార్మిక సంఘాలకు గౌరవ అధ్యక్షురాలిగా పని చేసిన అనుభవం ఉంది. ఇలా తనదైన శైలిలో తెలంగాణ రాజకీయాల్లో కవిత చురుకుగా పాల్గొన్నారు. రాజకీయాల్లో గుర్తింపు రావాలంటే దాని వెనుకే విమర్శలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. అదే రీతిలో కవితపైన విమర్శలు ఉన్నాయి. టీఆర్ఎస్‌లో కవిత కారణంగానే మరే ఇతర మహిళా నేతలకు గుర్తింపు రాలేదని, రాజకీయంగా ఎదగలేదన్న విమర్శలు ఉన్నాయి. సీనియర్లను కాదని ఎంపీగా, ఎమ్మెల్సీగా కుమార్తెకే కేసీఆర్ పదువులు ఇచ్చారన్న విమర్శలు వచ్చాయి. టీఆర్ఎస్ లేదా నేటి బీఆర్ఎస్ పార్టీ కుటుంబ పార్టీగా నేతలు, రాజకీయ విమర్శకులు చెబుతుంటారు. బీఆర్ఎస్ చీఫ్‌గా కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్, అల్లుడు హరీశ్ రావు, కుమార్తె కవిత, కేసీఆర్ కుటుంబ మరో సభ్యుడైన జోగినపల్లి సంతోష్ రాజకీయ పదవులు పొందారన్న విమర్శలున్నాయి. అయినా ఉద్యమంలో వీరంతా కీలక పాత్ర పోషించడం, ప్రజలతో మమేకమవ్వడం, ఉద్యమ కేసుల్లోను ఉండటంతో ఈ విమర్శలను ప్రజలు పట్టించుకోలేదు. కేసీఆర్ ఎక్కడ పోటీ చేసినా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. సిరిసిల్ల నుంచి కేటీఆర్ వరుసగా గెలిపిస్తూనే ఉన్నారు. సిద్దిపేట నుంచి హరీశ్ రావు గెలుపు పైన రికార్డులున్నాయి. కవిత ఎంపీగా రెండు సార్లు నిజామాబాద్ నుంచి పోటీ చేస్తే ఓసారి ఓటమి పాలయ్యారు. ఇది కవితకు రాజకీయంగా ఎదురు దెబ్బ అని చెప్పాలి. ఓటమి తర్వాత ఎమ్మెల్సీగా కవితకు పదవి కట్టబెట్టడం విమర్శలకు దారి తీసింది. ఇలా రాజకీయంగా అనేక విమర్శల నడుమే కవిత తనదైన రాజకీయం చేస్తూ వస్తూ ఉన్నారు.ఉద్యమ రాజకీయాల్లో, అధికార రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగిన కవిత ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఇరుక్కోవడం అతి పెద్ద కుదుపు. అప్పటి వరకు సాఫీగా సాగిన రాజకీయాలు ఒక్కసారి వ్యతిరేకంగా మారాయి. ఢిల్లీ మద్యం విధాన రూపకల్పనలో మడుపులు చేతులు మారాయని, ఇందులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాతోపాటు కవిత పాత్ర ఉందన్న ఆరోపణలు వచ్చాయి. దీనిపై సీబీఐ, ఈడీ దర్యాప్తు జరిపాయి. కవిత ఇంట్లో సోదాలు చేసిన అనంతరం 15 మార్చి 2024లో కవితను ఈడీ అరెస్టు చేసి తీహార్ జైలుకు పంపారు. ఆ తర్వాత ఇదే కేసులో 11 ఏప్రిల్ 2024లో కవితను సీబీఐ అరెస్టు చేసింది. ఈడీ, సీబీఐ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటూ కవిత జైలు జీవితం గడిపారు. ఈ కేసుల్లో సుప్రింకోర్టు బెయిల్ ఇవ్వడంతో ఆగష్టు 27, 2024న విడుదలయ్యారు.జైలు నుంచి విడుదలైన కవితకు పార్టీ నేతలు, కార్యకర్తలు అపూర్వ సాగతం పలికారు. ఈసందర్భంగా మాట్లాడిన కవిత తనను అన్యాయంగా జైలుకు పంపారని, అందుకు వడ్డీతో సహా చెల్లిస్తానని శపథం చేశారు. 18ఏళ్ల రాజకీయాల్లో ఉన్నానని ఎలాంటి ఆరోపణలు లేవని, తాను కేసీఆర్ బిడ్డగా తప్పు చేసే వ్యక్తి కానని చెప్పుకొచ్చారు. ఆ తర్వాత పొలిటికల్‌గా సైలెంట్ అయ్యారు. ప్రతీ బతుకమ్మ పండుగకు వార్తల్లో నిలిచే కవిత ఈ సారి బహిరంగంగా బతుకమ్మ వేడుకల్లో ఎక్కడా పాల్గొన లేదు. అనారోగ్యం కారణమన్న ప్రకటనను ఆమె కార్యాలయం విడుదల చేసింది. ఇప్పుడు మళ్లీ రాజకీయాల్లో రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టారు. ఆ దిశగానే కవిత అడుగులు వేస్తున్నారు. ప్రస్తుత రాజకీయాల్లో మాస్ ఎంట్రీ ఇచ్చే దిశగా వ్యూహాలు సిద్ధం చేస్తున్నట్లు ఆమె సన్నిహితులు చెబుతున్నారు. జైలు జీవితం తర్వాత మౌనంగా ఉన్న కవిత ఎక్కడా ఎలాంటి రాజకీయ ప్రకటనలు చేయలేదు. ఏ కార్యక్రమంలోను పాల్గొనలేదు. రాజకీయాల్లో కీలక పాత్ర పోషించే సమయం కోసం వేచి చూసిన కవిత అందుకు తగ్గట్టుగా సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే అదానీపై అవినీతి ఆరోపణలు వార్తలు వచ్చిన వెంటనే ఎమ్మెల్సీ కవిత తన ఎక్స్ ఖాతా ద్వారా స్పందించారు. ఆడవారికో న్యాయం, అదానికో న్యాయమా అంటూ తన గళం విప్పారు. అవినీతి ఆరోపణల పేరుతో తనను అరెస్టు చేసి జైలులో పెట్టారు. ఇప్పుడు అదానిపై అవే ఆరోపణలు వస్తున్నాయి. అతన్నీ జైలులో పెడతారా పెట్టరా అన్న ప్రశ్నలు ప్రజల్లో రేకెత్తించేందుకు కవిత ప్రయత్నించారు. రాజకీయంగా తమ పార్టీ, తాను వ్యతిరేకం కాబట్టే జైలుకు పంపారని, అదానీ బీజేపీ పెద్దలకు సన్నిహితుడు కాబట్టి అతన్ని జైలులో పెట్టే పరిస్థితి ఉండదన్న తీరును తన కామెంట్స్ ద్వారా బయటపెట్టారు కవిత. ఒక్క మాటలో చెప్పాలంటే తనపై మద్యం కుంభకోణం ఆరోపణలు రాజకీయపరమైనవే తప్ప అందులో వాస్తవాలు లేదని చెప్పారు. ఈ కామెంట్స్ ద్వారా ప్రజల్లో తనపైన సానుభూతి పెంచే వ్యూహాన్ని అమలు చేశారు. ఇలా తన తొలి ప్రశ్న బీజేపీ సర్కార్ పెద్దలకు వేస్తూ, సైలెన్స్ తర్వాత తన పొలిటికల్ రీ ఎంట్రీ స్టార్ట్ చేశారు.పొలిటికల్ మైలేజ్ రావాలంటే ప్రతీ రాజకీయ నేతకు ఓ వ్యూహం ఉండాలి. ఆ వ్యూహానికి తగ్గ ప్రజల డిమాండ్ ఉండాలి. ఆ డిమాండ్‌కు నాయకత్వం వహించాలి. తద్వారా పొలిటికల్ లీడర్ షిప్ చేయలనుకునే వారికి సులువైన జర్నీగా మారుతుంది. ఇప్పుడు తన రీ ఎంట్రీ అదే రీతిలో కవిత ప్లాన్ చేసుకున్నట్లు అర్థం అవుతోంది. ప్రస్తుతం బీఆర్ఎస్ సీనియర్లు అంతా రేవంత్ సర్కార్ పాలన తీరును, ఇచ్చిన హామీల నెరవేర్పు వంటి అంశాలపై నిలదీస్తుంటే అవేవి మాట్లాడకుంటా తెలంగాణలోని బీసీ వర్గానికి సంబంధించన కుల గణనపై మాట్లాడారు. తన పొలిటికల్ రీ ఎంట్రీ అతి పెద్ద ఓటర్ వర్గం డిమాండ్లపై కవిత స్పందించారనే చెప్పాలి. బీసీ కులగణన జరుగుతున్న వేళలో కవిత, యునైటెడ్ ఫూలే ఫ్రంట్ అనే సంఘంతో కలిసి 35 పేజీలతో కూడిన బీసీల డిమాండ్ల పత్రాన్ని బీసీ కమిషన్ అధ్యక్షుడిని కలిసి అందజేశారు. ఈ చర్య ద్వారా బీసీల అటెన్షన్ తన వైపు తిప్పుకునే ప్రయత్నం చేశారు. గతంలోను అంబేద్కర్ విగ్రహాన్ని అసెంబ్లీలో పెట్టాలని డిమాండ్ చేయడం ద్వారా ఎస్సీ , ఎస్టీ వర్గాలను, మహిళా రిజర్వేషన్లపై కొన్ని కార్యక్రమాలు చేసి మహిళా వర్గాన్ని ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. తాజాగా బీసీలను తన వైపు చూసేలా కవిత తన రీఎంట్రీ పొలిటికల్ జర్నీ స్టార్ చేశారనే చెప్పాలి. అయితే ఇది ఎంత వరకు తీసుకెళతారు. ఎలాంటి కార్యాచరణ ఉంటుంది. అన్నది చూడాల్సి ఉంది. కాని జైలుకు వెళ్లి విడుదలైన వారు మాత్రం అత్యున్నత రాజకీయ స్థానాలను అలంకరించారనడంలో సందేహం లేదు. తెలుగు రాష్ట్రంలోనే చూస్తే జగన్మోహన్ రెడ్డి జైలు జీవితం తర్వాతే సీఎం అయ్యారు.

# మళ్లీ గులాబీ గూటికి ఆరూరి రమేష్

సంస్థల ఎన్నికలకు కాస్త అటుఇటుగా ఆయన పార్టీ మారడం ఖాయమనే ప్రచారం జరుగుతోంది. ఇదే విషయం గురించి ఆయన తన సన్నిహితులతో చర్చించినట్టు విశ్వసనీయంగా తెలిసింది.అరూరి రమేష్ 2009 ఎలక్షన్స్ టైమ్ లో ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి చవిచూశారు. ఆ తరువాత తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ పార్టీ నుంచి వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థిగా 2014 లో పోటీ చేసి అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి కొండేటి శ్రీధర్ పై దాదాపు 86 వేల ఓట్లకు పైగా మెజారిటీతో విజయం సాధించారు. ఆ తరువాత 2018 ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పగిడిపాటి దేవయ్యపై 99 వేలకు పైగా ఓట్లు సాధించి బంపర్ మెజారిటీతో గెలుపొందారు. ఇలా రెండు సార్లు రికార్డు మెజారిటీతో విజయం సాధించిన ఆయన 2023 అసెంబ్లీ ఎన్నికల్లో లక్షకు పైగా మెజారిటీ సాధిస్తాననే ధీమాతో బరిలో నిలిచారు. కానీ వ్యక్తిగతంగా ఆయన క్యాడర్ పై ఉన్న వ్యతిరేకతతో పాటు కాంగ్రెస్ కు వచ్చిన హైప్ తో ఆయన చిత్తుగా ఓటమి పాలయ్యారు. దాదాపు 19,458 ఓట్ల తేడాతో అరూరి రమేశ్ కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ నాగరాజు చేతిలో ఓటమి చవి చూశారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత అరూరి రమేశ్ తన వ్యూహం మార్చుకున్నారు. ఎలాగైనా పవర్ లో ఉండాలనే ఉద్దేశంతో ఎంపీగా పోటీ చేసేందుకు నిర్ణయించుకున్నారు. కానీ బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తే లాభం లేదనే ఉద్దేశంతో నాటకీయ పరిణామాల నడుమ బీజేపీ లో చేరారు. అనుకున్నట్టుగానే బీజేపీ నుంచి ఎంపీ టికెట్ తెచ్చుకుని వరంగల్ లోక్ సభ స్థానం నుంచి బరిలో నిలిచారు. ప్రధానిగా మోదీకి ఉన్న క్రేజ్, క్షేత్రస్థాయిలో బీజేపీకి పెరిగిన ఓటు బ్యాంక్ తో ఎంపీగా గెలుపు తనదేనని భావించారు. కానీ పార్టీ మారినా క్షేత్రస్థాయిలో ఆయనతో పాటు ఆయన అనుచరులపై ఉన్న వ్యతిరేకత, అసెంబ్లీ ఎన్నికలతో కాంగ్రెస్ కు పెరిగిన బలం వల్ల ఆయన లోక్ సభ ఎన్నికల్లో కూడా ఓటమి చెందారు. వరంగల్ ఎంపీగా డాక్టర్ కడియం కావ్య గెలవగా.. ఆయన రెండో స్థానానికి పరిమితం అయ్యారు.

లోక్ సభ ఎన్నికల తర్వాత అరూరి కొంతకాలం పార్టీ జిల్లా నేతలు, కార్యకర్తలతో టచ్ లోనే ఉన్నారు. ఈ మధ్య కాలంలో మాత్రం పార్టీ కార్యక్రమాలకు పూర్తిగా దూరం ఉంటున్నట్టు తెలిసింది. మహారాష్ట్ర ఎన్నికల్లో పార్టీ హై కమాండ్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు అక్కడ పని చేసిన ఆయన.. జిల్లాలో మాత్రం బీజేపీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నట్టు టాక్ నడుస్తోంది. పార్టీ కార్యక్రమాల గురించి ఆయనకు సమాచారం ఇచ్చినా అంటిముట్టనట్టే ఉంటున్నట్టు పార్టీ నేతల్లోనే చర్చ జరుగుతోంది. వివిధ సందర్భాల్లో పార్టీ హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు రావు పద్మారెడ్డి, గంట రవి నిర్వహించిన కార్యక్రమాలు, మీడియా సమావేశాలకు సమాచారం ఇచ్చినా ఆయన సరిగా స్పందించడం లేదనే ప్రచారం జరుగుతోంది. అరూరికి సమాచారం ఇచ్చినా ఆయన మాత్రం ఏ కార్యక్రమానికి హాజరవడం లేదని ఆ పార్టీకి చెందిన కొందరు నేతలు చెబుతుండటం గమనార్హం.కారణాలు ఏవైనా అరూరి రమేష్ యూ టర్న్ తీసుకోబోతున్నారనే చర్చ నియోజకవర్గంలో జోరుగా నడుస్తోంది. పంచాయతీ ఎన్నికలకు కాస్త అటుఇటుగా ఆయన గులాబీ కండువా కప్పుకుంటారనే చర్చ జరుగుతోంది. ఇప్పటికే క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ మళ్లీ యాక్టివ్ గా అడుగులు వేస్తుండటం, వర్ధన్నపేట నియోజకవర్గంలో ఇంతవరకు బీఆర్ఎస్ నేతలెవరూ ఆయన స్థానాన్ని భర్తీ చేయకపోవడంతో అరూరి కారు పార్టీ వైపు ఆలోచిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది.ఇదిలాఉంటే మహారాష్ట్ర ఎన్నికల తరువాత వరంగల్ కు వచ్చి శుభకార్యాలు, సంతాప కార్యక్రమాలకు హాజరవుతున్న ఆయన పార్టీతో సంబంధం లేకుండా తన వ్యక్తిగత క్యాడర్ ను బలోపేతం చేసుకుంటున్నారనే టాక్ నడుస్తోంది. నియోజకవర్గాల పునర్విభజన జరిగినా ఇబ్బందులు తలెత్తకుండా అందరినీ కలుపుకుపోయే ప్రయత్నం చేస్తున్నట్టు తెల్సింది.కాగా ఆయన పార్టీ మారే వ్యవహారం అంతా తూచ్ అని కొందరు కొట్టిపారేస్తున్నా.. పంచాయతీ ఎలక్షన్స్ కు రిజల్ట్స్ ను బట్టి ఆయన బీఆర్ఎస్ వైపు అడుగులు వేసే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదివరకు ఆయన బీఆర్ఎస్ నుంచి బీజేపీ లోకి చేరుతున్న సమయంలో కూడా ఇలాగే ప్రచారం జరగగా.. పార్టీ మారే విషయాన్ని ఆయన పలుమార్లు ఖండించారు. తాను పార్టీ మారబోయేది లేదంటూ ప్రెస్ మీట్ లు పెట్టి మరీ చెప్పుకొచ్చారు. కానీ చివరకు నాటకీయ పరిణామాల నడుమ ఆయన ఊహించినట్టుగానే బీజేపీ కండువా కప్పుకున్నారు. ఇప్పుడు కూడా అరూరి రమేష్ విషయంలో అదే జరుగుతుందనే టాక్ నడుస్తుండగా.. ఎవరి వాదన నిజమవుతుందో చూడాలి.

# మణికొండలో భారీ అగ్నిప్రమాదం

**వరుస అగ్ని ప్రమాదాలపై నగర వాసులు భయాందోళన**

**మంటలను అదుపులోకి తెచ్చిన ఫైర్ సిబ్బంది**

**కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు నార్సింగి పోలీసులు**

అక్షర విజేత రాజేంద్రనగర్



రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట్ మండలం మణికొండలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈఐపీఎల్ అపార్ట్ మెంట్ 9వ అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కొత్తగా కొనుగోలు చేసిన ఫ్లాట్లో గృహప్రవేశం చేసిన యజమాని దేవుడి గదిలో దీపం పెట్టారు.అయితే దీపం దగ్గర ఉన్న కాటన్ అంటుకుని పూజగది తగలడబడిపోయింది. పక్కనే కిచెన్ కు మంటలు వ్యాపించడంతో ఇంటిరియల్ డిజైన్ కాలిపోయింది. దీంతో ఫ్లాట్ మొత్తం మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా మంటలు రావడంతో భయంతో పరుగులు తీశారు అపార్ట్ మెంట్ వాసులు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి వచ్చిన ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న నార్సింగి పోలీసులు హైదరాబాద్ లో వరుస అగ్ని ప్రమాదాలు బెంబేలెత్తిస్తున్నాయి. నవంబర్ 25న రాత్రి జీడిమెట్లలో భారీగా అగ్ని ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే.నవంబర్ 26న ఉదయం రామంతాపూర్ లో బైక్ లు దగ్ధం.. ఇలా రోజుకో చోట అగ్ని ప్రమాదాలు జరుగుతుండటంతో నగర వాసులు భయాందోళనకు గురవుతున్నారు.

# పట్టించుకోని సిసిఐ సెంటర్ అధికారులు

అక్షర విజేత గజ్వేల్ :



మర్కూక్ మండలం చేబర్తి గ్రామాలలో రోడ్లపై ఇష్టానుసారంగా రోడ్డు కు ఇరువైపులా వడ్లు పోసి రాత్రి సమయంలో వడ్లపై నల్లని పట్టాలు కవరు కప్పడంతో రాత్రి సమయంలో వడ్ల కుప్పలకు డీకొని ఎన్నో కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయి. దాన్యం పోస్తన్న పట్టించుకోని అదికారులు. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల పరిధిలోని మర్కూక్ నుండి చేబర్తి గ్రామం వరకు ఇస్టాను సారంగా ధాన్యం కుప్పలు పోశారు గతేడాది ఇదే ప్లేస్ లో ఇద్దరికీ ప్రమాదం జరిగింది. అయినా కానీసి సి ఐ సెంటర్ అధికారులు, పంచాయతీ సెక్రెటరీ గ్రామ స్పెషల్ ఆఫీసర్ రోజు ఇదే రూట్ లో వస్తుంటారు కానీ వారు స్పందించించడం లేదని వాహనదారు వాపోతున్నారు. ప్రతి సంవత్సరం అనేక మంది మోటార్ సైకిల్ పై రాత్రి సమయంలో వరి దాన్యం కుప్పలు లకు డీ కొని ఎంతో మంది కుటుంబాలకు దూరమవుతున్నారు. గత మే నెలలో మర్కూక్ మండలం చేబర్తి గ్రామానికి చెందిన శ్రీరామ్ శ్రీరామ మహేష్ మర్కూక్ గ్రామంలో పని ముగించుకొని వస్తుండగా వడ్ల కుప్పలు డీ కొట్టుకొని మరణించడం జరిగింది. ఇసూప్ ఖన్ పల్లి గ్రామానికి చేందిన టూవిలర్ మేకానిక్ నవీన్ (32) తన మెకానిక్ పనులు ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఎర్రవల్లి సమీపంలో వడ్లకుప్పకు డీకొని మృతి చెందిన విశయం అందరికి తెలిసినదే. ఇదే విదంగా ప్రతి ఏటా వరి దాన్యం కుప్పల వలన ఎదరో అమాయకుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. కుటుంబాన్ని పోశించే వారిని కోల్పోయి కొన్ని కుటుంబాలు రొడ్డు న పడుతున్నాయి. ప్రతి సంవత్సరం వడ్ల కుప్పకు డీ కొని ఎన్నో కుటుంబాలు రోడ్డు పాలవుతున్న ప్రభుత్వ అదికారులు స్పదించకపోవడం బాదకరమని వాహన దారులు మండల ప్రజాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి కైనా అదికారులు స్పందించాలని రోడ్డు పై వరి దాన్యం కుప్పలు తీసి వేయించాలని అధికారులను కోరారు.

## ఉద్యమకారుల సంకల్ప మహా పాదయాత్రలో వర్ధన్నపేట ఉద్యమకారులు

**రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్‌ని కలిసిన ఉద్యమకారులు**



అక్షర విజేత వర్ధన్నపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ చేపట్టిన ఉద్యమకారుల సంకల్ప మహా పాదయాత్రలో వర్ధన్నపేట ఉద్యమకారులు పాల్గొన్నారు.బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం నుండి వేములవాడ వరకు సంకల్ప మహా పాదయాత్ర చేపట్టారు.ఈ సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ తో కలిసి తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించి అనంతరం పాదయాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా అనేక పోరాటాలు చేసిన ఉద్యమకారులను గత ప్రభుత్వం విస్మరించిందని అన్నారు.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.జార?ండ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన విధంగా ప్రతి ఉద్యమకారుడికి 25 వేల పెన్షన్,250గజాల నివాస స్థలం,డబుల్ బెడ్ రూమ్ ఇల్లు,ఉచిత ట్రైన్ పాస్, బస్ పాస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస్,జిల్లా నాయకులు ఐత ప్రవీణ్ కుమార్,పట్టణ ప్రధాన కార్యదర్శి మాడిశెట్టి లక్ష్మణ్,ఉపాధ్యక్షులు కన్నం కుమారస్వామి, తుమ్మల రవిందర్,ఆరెల్లి నాగార్జున,విలాసారపు వెంకట్,షబ్బీర్,రమేష్,గోధుమల విక్రమ్,తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని సిపిఆర్ చేసి కాపాడిన జగదేవపూర్ కానిస్టేబుల్ లింగం



అక్షర విజేత సిద్దిపేట

సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల కేంద్రంలో వంటేరు సందీప్ రెడ్డి తండ్రి సత్యనారాయణ రెడ్డి, వయస్సు 32 సంవత్సరాలు,వృత్తి వ్యాపారం, నివాసం జగదేవపూర్ అతను ఆర్థిక సమస్యలతో మంగళవారం రోజు ఉదయం 11 గంటల సమయంలో ఇంటిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్నాడని నమ్మదగిన సమాచారంపై జగదేవపూర్ బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్ లింగం వెంటనే సమాచారం అందుకొని లొకేషన్ ద్వారా అతని ఇంటికి వెళ్లి ఇంటి డోరు పగలగొట్టి ఉరి నుండి కిందికి దించి అతను అపస్మారక స్థితిలో ఉండగా వెంటనే సిపిఆర్ చేసి స్పృహ రాగానే గజ్వేల్ ఆసుపత్రికి వారి బంధువులతో కలిసి పంపించ డం జరిగింది. అక్కడ ప్రథమ చికిత్స చేసి తదుపరి హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం సందీప్ రెడ్డి ఆరోగ్యం నిలకడగా ఉంది. లింగం కానిస్టేబుల్ సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడినందుకు సందీప్ రెడ్డి కుటుంబ సభ్యులు మరియు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఐపీఎస్,గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, కానిస్టేబుల్ లింగమును అభినందించారు.త్వరలో పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా రివార్డు అందజేయడం జరుగుతుందని గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## వ్యాసరచన పోటీలో వీణాదారి విద్యార్థుల ప్రతిభ




అక్షరవిజేత,చొప్పదండి:

చొప్పదండి మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో బుధవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో వీణాదరి పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని, జి సాహితి మరియు 9వ తరగతి విద్యార్థి ఎం. మనితేజలు మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించి, జిల్లా స్థాయికి ఎంపికయ్యారు అలాగే వ్యాసరచన పోటీలో 9వ తరగతి విద్యార్థి కూన సాత్విక్ మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యాడు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ పుష్పగుచ్ఛముతో అభినందించారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్యసాధన కోసం ప్రణాళిక బద్ధంగా నిరంతరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించిన మున్సిపాలిటీ కమిషనర్





అక్షర విజేత సిద్దిపేట

కమిషనర్ అశ్రిత్ పట్టణంలోని మూడవ వార్డులో భారతీ రెసిడెన్సి వద్ద చెత్త వాహనం సరిగా రావడం లేదని పారిశుద్ధ్య సమస్యలు ఉన్నాయన్న ఫిర్యాదుల మేరకు కమిషనర్ వెళ్లి పరిశీలించడం జరిగింది. ప్రతిరోజు చిత్త వాహనం తప్పనిసరిగా రావాలని ప్రతి ఇంటి చెత్తను సేకరించాలని సానిటరీ సిబ్బందిని ఆదేశించారు. రెసిడెన్సి మరియు అపార్ట్మెంట్లో వారు సైతం చెత్తను బహిరంగ ప్రాంతాలలో వేయకూడదని అవగాహన కల్పించారు. అబ్దుల్ హమీద్ అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ తో కలిసి ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ నిర్వహణను పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ నిర్వహించారు , ఆపరేషన్ అనంతరం సంరక్షణలో ఉంచే గదులను పరిశీలించారు. మరి ఆరో వార్డులో తరిచిత ద్వారా తయారవుతున్న సేంద్రియ ఎరువు కేంద్రాన్ని పరిశీలించి సేంద్రియ ఎరువు తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.

సేంద్రియ ఎరువు తయారీ విధానానికి ఎన్ని రోజులు పడుతుంది, తయారీ విధానం, తయారైన సేంద్రియ ఎరువుని ఎవరెవరికి విక్రయించడం జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే యొక్క దరఖాస్తులు ఆన్లైన్ ప్రక్రియను కమిషనర్ పరిశీలించారు.వారి వెంట సలీం ఎమ్ ఆర్ ఓ,శ్రీకాంత్ ఆర్ ఓ, వనిత సానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు ఉన్నారు.

## సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు



అక్షర విజేత సిద్దిపేట

సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (ఎ )నుండి (ఎఫ్) మరియు 22 (2) (ఎ) %ు% ( బి), %ు% 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నో 9 ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం 29 తారీకు-11నెల-ఉదయం 6:00 నుండి 14తారీకు-12నెల- ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది.కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు 29 తారీకు-11 నెల- ఉదయం 6 గంటల నుండి 14 తారీకు-11 నెల- ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది.సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7(1) 2016, యాక్ట్, సెక్షన్ 55 డి బి (ఎ), 45డి బి (ఎ), 65డిబి (ఎ),30 పోలీస్ యాక్ట్ 1861, రూల్ నెంబర్ 8 నోస్ పొల్యూషన్,రెగ్యులేషన్ %ు% కంట్రోల్ రూల్స్ 2000 ప్రకారం పోలీస్ కమిషనర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించడం జరిగింది. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి అధికారుల అనుమతి పొందాలని సూచించారు. పై నిబంధనలు ఉల్లంఘించి డీజే వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.పై నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 223 బి ఎన్ ఎస్, సెక్షన్ 70(ఎ), 70(బి) 70 సి, 76, సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## శీతాకాలం చలిగాలులు- గజగజ వణికిస్తున్న చలి



- చలితో జాగ్రత్త
- జలుబు ఫ్లూ విస్తరించే అవకాశం
- పిల్లలు వృద్ధులకు సమస్యలు వచ్చే అవకాశం
- ఉదయం 7 వరకు వాకింగ్ చేయకపోవడమే ఉత్తమం



అక్షరవిజేత,చొప్పదండి:

చొప్పదండి మండలంలో గత కొద్ది రోజుల నుండి చలి తీవ్రత పెరిగింది ఉదయం పొగ మంచు కమ్ముకొని దారి కూడా కనపడనియ్యడం లేదు వాహనదారులు ఉదయం కూడా లైట్లు వేసుకొని వెళ్లాల్సి వస్తుంది శీతాకాలం చలి తీవ్రత పెరుగుతుండడంతో చిన్నపిల్లలు వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు జలుబు ఫ్లూ వంటివి కనిపించినప్పుడు వెంటనే డాక్టర్ను సంప్రదించాలి చలికాలం పిల్లలకు ఎక్కువగా వేడి ద్రవ పదార్థాలను అందించాలి పెద్దలలో అస్తమా గుండె జబ్బులు ఉన్నవారు రెగ్యులర్గా వాడే మందులు అందుబాటులో ఉంచుకోవాలి. దుమ్ము దూళి పనులకు దూరంగా ఉండాలి ఇంటిలోని వారందరూ వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలి శరీర ఉష్ణోగ్రతను తగ్గకుండా ఉన్ని దుస్తులు ధరించాలి రోగ నిరోధక వ్యవస్థను మెరుగుపరిచేందుకు విటమిన్లు ఖనిజాలు అందించే ఆహారాన్ని తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు పుష్కలంగా కూరగాయలు పండ్లు సిట్రస్ పండ్లు బ్రకోలీ తినడం ఆరోగ్యానికి మంచిది శరీరాన్ని రీహైడ్రేటుగా ఉంచేందుకు నీరు ఏర్పాటు చేసుకోవాలి వ్యాయామాలు క్రమం తప్పకుండా చేయాలి సాధారణ రోజుల కంటే ఉదయం 5 గంటలకు కాకుండా ఏడు గంటల తర్వాత నడక మరియు ఇతర వ్యాయామాలు చేయాలి చలికాలం పిల్లలను అవసరమైతే తప్ప బయటకు తీసుకెళ్లకూడదు. శ్వాస సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది జలుబు ఫ్లూ వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ను సంప్రదించాలి

## గ్రామీణ రోడ్లు హామీలకే పరిమితం ఆచరణలో లేవు

అక్షరవిజేత,చారకొండ:

ాష్ట్ర ప్రభుత్వం హామీలకే పరిమితమై గ్రామీణ రోడ్లు ఆచరణలో లేవని సిపిఎం మండల కార్యదర్శి బండపల్లి బాలస్వామి అన్నారు. బుధవారం చారకొండ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జూపల్లి గేటు నుండి వంగూరు గేటు వరకు 3 కిలోమీటర్ల వరకు ఉన్న మట్టి రోడ్డు పై వాహనాలు పోవటానికి ఇబ్బందిగా ఉంటే,ద్విచక్ర వాహనాలు పోవటానికి కూడా ఇంత గుంతలమయంతో రోడ్డు అద్వానంగా ఉందని అన్నారు.ఇంతవరకు ముగ్గురు వ్యక్తులు ద్విచక్ర వాహనాలపై వస్తుండగా అదుపుతప్పి ఆసుపత్రిలో పాలన రోజులు ఉన్నాయని గుర్తు చేస్తూ గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో హామీలతో కాలయాపన చేసిందని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి పది నెలలు కా వస్తున్న ఇచ్చిన హామీలకు నెరవేర్చడం లేదని,గ్రామీణ రోడ్లు హామీలకే పరిమితమై ఆచరణలో లేదని, జూపల్లి నుండి వంగూరు గేటు వరకు బిటి రోడ్డు నిర్మించాలని సిఐటియు డిమాండ్ చేస్తుందని, లేని యెడల పరమతులు కొనసాగే వరకు రోడ్డుపై బైఠాయించి ధర్నా కొనసాగిస్తామని అన్నారు.కార్యక్రమంలో మధు,శ్రీకాంత్,శేఖర్, దేవేందర్,రాకేష్,రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఎంఈవోలు రోజుకో పాఠశాల సందర్శించాలి

- విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలి
- కలెక్టర్ పమేలా సత్పతి





**అక్షరవిజేత,కరీంనగర్:**

తమ మండలంలోని రోజుకో పాఠశాల సందర్శిస్తూ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి ఎంఈఓలకు సూచించారు బుధవారం తన క్యాంప్ కార్యాలయంలో జిల్లాలోని అన్ని మండలాల ఎంఈఓలతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండేటప్పుడు కార్మికులు అన్ని జాగ్రత్తలు తీసుకునేలా చూడాలన్నారు సరుకుల నిల్వ గది రికార్డులు పరిశీలించి నాణ్యత పాటిస్తున్నారో లేదో చూడాలన్నారు విద్యార్థులతో మధ్యాహ్నం భోజనం చేసి ఏవైనా సమస్యలు ఉంటే తెలుసుకోవాలన్నారు వీలైతే విద్యార్థుల తల్లిదండ్రులను కూడా పాఠశాలకు రప్పించి వారి సమక్షంలో భోజనం చేయాలన్నారు పౌష్టికాహారం విషయంలో రాజీ పడొద్దని మెనూ పాటించేలా చూడాలన్నారు మత్తు పదార్థాల వినియోగం ఈవ్ టీజింగ్ కు పాల్పడితే కఠినంగా వ్యవహరించాలన్నారు విద్యార్థులకు సెల్ ఫోన్ అనుమతించొద్దన్నారు విద్యార్థులు అస్వస్థతకు గురైతే ఆర్ఎంపీల వద్దకు వెళ్లకుండా పీ హెచ్ సి వైద్యాధికారిని సంప్రదించాలని సూచించారు ఉపాధ్యాయులు పాఠాలతోపాటు క్రమశిక్షణ నైతిక విలువలను బోధించేలా చర్యలు చేపట్టాలని ఎంఈఓలకు సూచించారు హాస్టల్ నిర్వహణపై కూడా శ్రద్ధ వహించాలన్నారు ఏవైనా సమస్యలు ఉంటే తనను సంప్రదించాలని సూచించారు డీఈఓ జనార్దన్ రావు వివిధ మండలాల ఎంఈఓ లు పాల్గొన్నారు.

## బ్యాంకులో బీమా చేయండి ధీమాగా ఉండండి

ఏపీజీవీబీ జూపల్లి శాఖ ఆధ్వర్యంలో
జన సురక్ష బీమా,జీవనజ్యోతి పథకాలపై అవగాహన



**అక్షరవిజేత,చారకొండ:**

ఏపీజీవీబీ జూపల్లి శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి జన సురక్ష బీమా పథకంలో గ్రామ ప్రజలు భీమా చేసి ధీమాగా ఉండాలని జూపల్లి బ్యాంక్ మేనేజర్ కె,శివప్రసాద్ బీమాపై అగాన కల్పించారు.బుధవారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ జూపల్లి శాఖ ఆధ్వర్యంలో మండలంలోని చంద్రాయన్ పల్లి గ్రామం అంబేద్కర్ సర్కిల్ దగ్గర ప్రజలకు ప్రధానమంత్రి బీమా పథకాలపై అవగాహన కల్పించారు. అందులో భాగంగానే జన సురక్ష బీమా, జీవనజ్యోతి,లాంటి పథకాలు మరెన్నో ఉన్నాయని ప్రజలు సద్విని చేసుకోవాలని,ప్రతి ఒక్కరు బ్యాంక్ ఖాతాదారులు ఉండలని,మీరు ఇంతకుముందు ఇతర పథకాలకు అర్హులు అయితే మీ బ్యాంకు ఖాతాలో ప్రతి సంవత్సరం 5వ నెల మే లో మీ బ్యాంకులో కనీసం అమౌంట్ ఉంచుకోవాలని లేనియెడల మీ పథకాలు వర్తింప చేయవని,పథకాలపై అవగాహన బీమా పథకాలు చేయించుకునేవారు జూపల్లి బ్యాంక్ శాఖను సంప్రదించగలరని కోరుచున్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది భాస్కర్ రెడ్డి,సంపత్ రెడ్డి,గ్రామ వివో ఏ సంతోష,గ్రామ పెద్దలు మాజీ వార్డ్ మెంబర్ సుక్కమ్మ,గంగిడి పుల్లారెడ్డి,పల్లె వెంకటయ్య, ప్రజలు ఎల్లేటి గెలవయ్య, లాలమ్మ,అలివేలు,రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతు విజయోత్సవ సభను విజయవంతం చేయాలి

కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మెదక్ జిల్లా అధ్యక్షులు
ప్రభాకర్ రెడ్డి-ప్రశాంత్ రెడ్డి





**అక్షరవిజేత,పాపన్నపేట**

ఈనెల 29- 30 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న రైతు విజయోత్సవ సంబరాలను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మెదక్ జిల్లా అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పి. ప్రశాంత్ రెడ్డి లు పార్టీ శ్రేణులను, రైతులకు పిలుపునిచ్చారు. బుధవారం కొత్తపల్లి సొసైటీ హాల్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రైతులకు పెద్దపీట వేస్తూ బాసటగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, దేశ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన చరిత్ర సృష్టించింది అన్నారు. సాంకేతిక కారణాలతో ఆగిపోయిన మిగతా రైతుల రుణమాఫీ త్వరలో మాఫీ అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటి బడ్జెట్లోనే రైతాంగానికి రూ. 72,000 కోట్లు కేటాయించి ఇటు తెలంగాణ, అటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో వ్యవసాయానికి అత్యధిక బడ్జెట్ కేటాయించిన ప్రభుత్వంగా ఈ ప్రభుత్వం నిలిచిందన్నారు. గత యాసంగిలో రైతు భరోసా నిధులు విడుదల చేయడం జరిగిందని, ఆ తర్వాత పంటకు మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి రైతుల అభిప్రాయాలను తీసుకున్న తర్వాత డిసెంబర్లో రైతు భరోసా కొనసాగుతుందన్నారు. ఉగాది నుంచి రేషన్ లో సన్నబియ్యం ఇస్తామని మంత్రి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర రైతాంగం పై ప్రత్యేక దృష్టి సాధిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ మహబూబ్ నగర్ రైతు విజయోత్సవ సభకు మెదక్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, కిసాన్ కాంగ్రెస్ నాయకులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్, సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రమేష్ గుప్తా, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శేరి శ్రీకాంత్ రెడ్డి , మైనారిటీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆఫీస్ మోల్ సబ్, నాయకులు కె.వెంకటేశ్వర్ రెడ్డి సందీప్, రమేష్ గౌడ్, ముజీబ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నుండి విముక్తికై అవగాహన సదస్సు



**అక్షరవిజేత,కరీంనగర్:**

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కే వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల సుభాష్ నగర్ లో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులకు బాల్య వివాహాల నిరోధక చట్టం బాల కార్మికుల సైబర్ నేరాలు మరియు వివిధ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు బాల్యవివాహాలను నిరోధించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు ఒకవేళ బాల్యవివాహాల గురించి సమాచారం అందించవలసిందిగా కోరారు బాల్యవివాహాలను అరికట్టడానికి విద్యార్థినీ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు అనంతరం నగరంలోని వృద్ధుల వికలాంగుల ఆశ్రమము స్వాదార్ హెూమ్ ను సందర్శించారు ఎలాంటి న్యాయపరమైన లేదా న్యాయ సేవ అవసరమైన సంప్రదించవలసిందిగా నిర్వాహకులను ఆదేశించారు ఈ సందర్భంగా వృద్ధుల వికలాంగుల ఆశ్రమంలో మరియు స్వాధార్ హెూమ్ లో పండ్ల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి తో పాటు లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు వృద్ధాశ్రమము స్వాధార్ హెూం సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన సదస్సు



**అక్షర విజేత, ఏర్గట్ల :**

ఏర్గట్ల మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల గురుకుల పాఠశాలలో 'బాల్య వివాహ్ ముక్త భారత్' అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 8,9,10వ తరగతి పిల్లలకు బాల్య వివాహాల గురించి అవగాహన కల్పించారు. కస్తూరిబా పాఠశాల ఎస్ఓ సంధ్య ఆద్వర్యంలో అవగాహన కల్పించడం జరిగింది. ఆర్.సి.ఎచ్.డి (1098) సూపర్ వైజర్ ధరమ్ సింగ్, ఐసిడిఎస్ సూపర్ వైసర్ సరస్వతి బాల్య వివాహాలు ఆరికట్టాలని పిల్లలకు చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు, కస్తూరిబా ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# గునుకులపల్లెలో పెట్రోల్ పంపు పున: ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకట రమణారెడ్డి

**చిగురుమామిడి:అక్షర విజేత:**



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని గునుకులపల్లెలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పెట్రోల్,డీజిల్ పంపును బుధవారం కరీంనగర్ సిఎస్ సేల్స్ మేనేజర్ శరణ్ జిత్,పాలకవర్గ సభ్యులతో కలిసి చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి పున: ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరముల నుండి పెట్రోల్ పంపు మూసి వేయబడిందని, మూసివేసిన పెట్రోల్ పంపును తిరిగి ప్రారంభించడం రైతులకు శుభపరిణామమని వారు పేర్కొన్నారు.బిపిసిఎల్ పెట్రోల్,పంపును కన్జ్యూమర్ నుండి రిటైల్ అవుట్లెట్ కమర్షియల్ గా మార్చడం జరిగిందని రమణారెడ్డి చెప్పారు.రైతుల సంక్షేమమే ధ్యేయంగా సహకార సంఘం నిరంతరం పనిచేస్తుందని,సహకార సంఘం అభివృద్ధికి పరస్పర సహకారం తప్పనిసరి అని పేర్కొన్నారు.ఈ పెట్రోల్ పంపును ప్రైవేటు పంపులకు దీటుగా వినియోదారులకు,రైతులకు 24గంటలు అందుబాటులో ఉండేలా ప్రణాళిక చేసినట్టుతెలిపారు.ఈ అవకాశాన్ని రైతులు,ఈ ప్రాంత వినియోగదారులు సద్వినియోగం చేసుకొని సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలని రమణారెడ్డి కోరారు.పెట్రోల్ పంపు పున:ప్రారంభోత్సవానికి సహకరించిన టెస్కాబ్ చైర్మన్, కేడీసీసీ బ్యాంక్ అధ్యక్షులు కొండూరు రవీందర్ రావుకు సింగిల్ విండో చైర్మన్ రమణారెడ్డి,పాలకవర్గ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్లు ముద్రకోల రాజయ్య, కూతురు రవీందర్ రెడ్డి,పోతరవేని శ్రీనివాస్,తాళ్లపల్లి తిరుపతి గౌడ్,అందే స్వామి,పేరాల లక్ష్మి, మాచమల్ల లచ్చవ్వ,సింగిల్ విండో సీఈవో కాటం నరసయ్య,సంఘ సిబ్బంది,రైతులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముప్కాల్‌లో బాల్ వివాహ్ ముక్త్ భారత్' కార్యక్రమం

**అక్షర విజేత, బాల్కొండ :**

ముప్కాల్ మండల కేంద్రంలో బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి తెలియజేస్తూ బాలల హక్కుల గురించి నాలుగు హక్కులు, జీవించే హక్కు, పాల్గొనే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, రక్షణ పొందే హక్కు నాలుగు హక్కుల గురించి వివరిస్తు గుడ్ టచ్, బాడ్ టచ్, బాలల అక్రమ రవాణా గురించి తెలియజేస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ మాధవి, ఎంపీఓ గౌస్ మోహినోద్దీన్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగారాం, అంగన్ వాడి టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు



## వేముల ప్రశాంత్ రెడ్డికి స్వాగతం పలికిన గల్ఫ్ కార్మికులు

**అక్షర విజేత, మోర్తాడ్ :**



బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి బెహరన్ దేశానికి వెళ్లిన నేపథ్యంలో, అక్కడి ఎయిర్ట్ లో మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కి బిఆర్ఎస్ అభిమానులు, గల్ఫ్ కార్మికులు అపూర్వ రీతిలో ఘనంగాస్వాగతం పలికారు.

## జెడ్పిహెచ్ఎస్ హై స్కూల్‌లో బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమం



**అక్షర విజేత, బాల్కొండ :**

బాల్కొండ మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ హై స్కూల్ లో బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి తెలియజేస్తూ బాలల హక్కుల గురించి నాలుగు హక్కులు జీవించే హక్కు, పాల్గొనే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, రక్షణ పొందే హక్కు నాలుగు హక్కుల గురించి చెబుతూ గుడ్ టచ్, బాడ్ టచ్ గురించి బాలల అక్రమ రవాణా గురించి తెలియజేస్తూ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో శ్రీధర్, ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, ఎస్సై బి.నరేష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు శ్రీహరి, చైల్డ్ లైన్, అంగన్వాడి టీచర్లు, రమాదేవి సూపర్వైజర్ పాల్గొన్నారు.



## టెస్కాబ్ చైర్మన్ మార్నేనికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉద్యమకారులు,కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత వర్ధన్నపేట**

తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవిందర్ రావు ను వర్దన్నపేట తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు.బుధవారం టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు జన్మదినం సందర్భంగా ఐనవోలు మండల కేంద్రంలోని మార్నేని స్వగృహంలో వర్దన్నపేట తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తుమ్మల రవిందర్,కాంగ్రెస్ నాయకులు పులి శ్రీనివాస్, ఉద్యమ నాయకులు ఐత ప్రవీణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు విలాసారపు వెంకట్,షబ్బీర్,గోధుమల విక్రమ్,తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య శాఖ ఆడిట్ ను పరిశీలించిన అధికారి

**అక్షర విజేత, మెండోరా :**



మెండోరా మండల కేంద్రంలోని సోంపేట గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల లావాదేవీలను అధికారి నర్సింగ్ రావు పరిశీలించారు. వారి వెంట మత్స్య పారిశ్రామిక సంఘ అధ్యక్షులు నారాయణ, కార్యదర్శి నరసయ్యలతో పాటు మహిళ సంఘం అధ్యక్షురాలు కార్యదర్శి, మత్స్య ప్రాథమిక సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత బిఆర్ఎస్‌దే

**అక్షర విజేత, మోర్తాడ్ :**

దళిత, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల ప్రజలతో పాటు అన్ని వర్గాల ప్రజలను ముఖ్యంగా విద్యార్థి లోకం తమ ప్రాణాలను సైతం త్యాగం చేయడం వల్ల మాజీ ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ తెలంగాణలో ఆత్మహత్యలు చూడలేక తెలంగాణ రాష్ట్రాన్ని అందించడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సంస్థ చైర్మన్, బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాంగ్రెస్ తోనే సాధ్యం కావడంతో, కాంగ్రెస్ తో కలిసి పోటీ చేస్తామని అటు సోనియాగాంధీని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే దళితులను ముఖ్యమంత్రి చేస్తానని, చెప్పి మోసం చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ దే అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక, టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే, మోసం చేశారని, మరోపక్క రైతులకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారాసాగు నీరు అందిస్తామని చెప్పి, నాణ్యతలేని కాళేశ్వరం నిర్మించి రైతులను మోసం చేశారని, అంతేకాకుండా రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా, సబ్సిడీలను సైతం ఎత్తివేసి, విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి, తరచూ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేస్తూ, రైతుల ఆత్మహత్యలకు, విద్యార్థుల ఆత్మహత్యలకు టిఆర్ఎస్ పార్టీ కారణమైందన్నారు. టిఆర్ఎస్ వర్కింగ్ పార్టీ ప్రెసిడెంట్ కేటీఆర్ మానకొండూరులో పర్యటిస్తూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, తెలంగాణ నాయకులు ఎన్ని తప్పుడు ప్రచారాలు కాంగ్రెస్ పై చేసినప్పటికీ ప్రజలు నమ్మరని ఆయన అన్నారు. 10 సంవత్సరాల పాలనలో, అన్ని మోసపూరిత హామీలు ఇస్తూ, తెలంగాణ ప్రజలను మోసం చేయడం వల్ల విద్యార్థులు, రైతులు, నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకోవడం తెలంగాణ ప్రజలను మోసం చేయడం వల్లే బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణ ప్రజల పాపం తగిలి, టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ అధికారంకోల్పోయిందన్నారు. అయినప్పటికీ బిఆర్ఎస్ నాయకుల్లో ఎటువంటి మార్పు లేదని, అధికార దాహంతో కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిపట్ల ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్న, టిఆర్ఎస్ పార్టీ ప్రజల్లో కనుమరుగైందని అన్నారు.




# జోరుగా ఇసుక అక్రమ రవాణ



- పెద్దవాగు నుంచి నిత్యం ట్రాక్టర్లతో తరలింపు
- పట్టించుకోని అధికారులు

**అక్షర విజేత, బాల్కొండ :**

మోర్తాడ్ మండలంలో అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతుంది. మండలంలోని శెట్ పల్లి శివారులోగల పెద్దవాగు నుంచి అక్రమార్కులు ఇసుకను తవ్వేస్తూ, బాల్కొండ, ముప్కాల్, మెండోరా, మండలాలకు జోరుగా తరలిస్తున్నారు. ఆయా మండలాల్లో పలు గ్రామాల్లో ఇసుకను తరలిస్తూ, ఇసుక నిల్వలు ఏర్పాటు చేసుకొని, సాయంత్రం నుండి అర్ధరాత్రి వేళ భారీ వాహనాలలో ఇసుక నిల్వలు నిజామాబాద్, జగిత్యాల్, నిర్మల్, పలు ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ ఇసుక అక్రమ రవాణా అవసరమేరకే, తరలించుకోవాలని కాంగ్రెస్ అధిష్టాన నాయకులు చెబుతున్నప్పటికీ, కొందరు లోలోపాల అక్రమార్కులతో నాయకులు ప్రోత్సహించడం వల్ల, అక్రమ ఇసుక రవాణా, అక్రమ ఇసుక నిల్వలు, అభివృద్ధి పనుల పేరుతో అధికార పార్టీ నాయకులు మెప్పించి, ఒప్పించి, ముడుపుల పేరాస చూపి, అక్రమ ఇసుక రవాణా దారులకు ప్రోత్సహించడం వల్లే ఇసుక రవాణా జోరందుకుంది. వాగు నుంచి నాలుగు కిలోమీటర్ల దూరం ఉన్న గ్రామాలకు కూడ రూ.4500 నుంచి రూ.4800 వరకు ఇసుకను విక్రయిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. నిత్యం వందల సంఖ్యలో ట్రిప్పులు తిప్పుతూ ఇసుకను తరలిస్తున్నారు. ప్రజలకు తక్కువ ధరకు ఇసుకను అందించుట కోసం ఉచిత ఇసుక పాలసీ కోసం అధికార పార్టీ పెద్దలు ప్రయత్నం చేస్తూ, తక్కువ ధరకు ఇసుక అందించాలని సూచిస్తున్నారు. కానీ ఇసుకాసూరులు మాత్రం ట్రాక్టర్ ఇసుక రూ.6వేల కంటే ఎక్కువ ధరకే విక్రయిస్తున్నారు. ప్రభుత్వానికి డీడీల రూపంలో ఎలాంటి రుసుం చెల్లించకుండ ఇసుకను తరలిస్తున్నారు. పెద్దవాగు ప్రవహిస్తున్న గ్రామల నుంచి ఇసుకను తీస్తే ఆ గ్రామాభివృద్ధి కమిటీకి రూ.2వేలు చెల్లించి ట్రాక్టర్ ఇసుకను తోడుకోవాలి. మళ్లీ ఇసుక అక్రమంగా తరలిస్తున్నందుకు అధికారులకు వాటాలు ఇవ్వాలి. దీంతో ఇసుక అక్రమ రవాణా వ్యాపారులకు, అధికారులకు మాత్రమే వరమవుతుంది. వినియోగదారులకు మాత్రం ఎలాంటి ప్రయోజనం లేదు. పైగా ఇతర దూర ప్రాంతాలకు అక్రమంగా తరలిపోతుంది.

**అధికారులకు వాటాలు..?**

ఇసుకను అక్రమంగా తరలిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇసుక తరలింపులో అధికారులకు కూడ వాటాలు ఇస్తుండటంతో ఇలాంటి దుస్థితి నెలకొందని సమాచారం. ఇసుక తరలింపు పాయింట్ గల మండలంలో మండల అధికారులకు ట్రాక్టరకు రూ.150 నుంచి రూ.200 ఇతర మండలాల రెంజర్ల మీదుగా వెళ్తున్న ఇసుక ట్రాక్టర్లు మీదుగా ఇసుకను తరలిస్తే ట్రాక్టర్ రూ.100 ఇవ్వడానికి ఇసుక వ్యాపారులు ముందే అధికారులతో ఒప్పందం చేసుకుంటున్నారు. దీంతో వారు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదనే ఆరోపణలు విన వస్తున్నాయి. అధికారుల వాటాను కూడ ఇసుక వ్యాపారులు వినియోగదారుల వద్ద వసూలు చే స్తున్నారు. ఈక్రమంలో ఇసుక ధర ప్రియమవుతుంది. అయినా అక్రమ రవాణాపై అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు ఫోన్ చేసిన ఎలాంటి స్పందన కనబడటంలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# తండ్రినే బ్లాక్ మెయిల్ చేసి బిల్లారంగ సమితిగా మార్చిన నీచుడివి నువ్వు

- నేను డమ్మీ క్యాండిడేట్ అయితే మీ డైనమైట్ క్యాండిడేట్ వినోద్ కుమార్ ఎందుకు మూడో స్థానంలో కూలబడ్డాడు
- కేటీఆర్ నీకు ఒక ఛాలెంజ్
- వినోద్ కుమార్ ను గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రయోగించి చూడు
- మూడో స్థానంలో ఉంటాడా ఆస్థానం నుంచి జారుతాడో చూద్దాం
- కాంగ్రెస్ పై పిచ్చి ప్రేలాపనలు చేస్తే తాటతీస్తాం
- మాజీ మంత్రి కేటీఆర్‌కి వార్నింగ్ ఇచ్చిన వెలిచాల రాజేందర్ రావు

**అక్షరవిజేత,కరీంనగర్:**



తండ్రి కెసిఆర్ ని గజ్వేల్ ఫామ్ హౌస్ లో బ్లాక్ మెయిల్ చేసి టీఆర్ఎస్ ను (బిల్లా రంగ సమితి) బీఆర్ఎస్ గా మార్చిన నీచుడు మాజీ మంత్రి కేటీఆర్ అని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఫైర్ అయ్యారు శ్రీకృష్ణ జన్మస్థానం పోయి వచ్చిన చెల్లె ఎక్కడ తండ్రి ప్రతిపక్ష స్థానాన్ని తన్నుకు పోతుందోనని పిసలేసి పోతున్న ఎర్రి రామ్ వు నువ్వు అని మండిపడ్డారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై పిచ్చి పిచ్చి ప్రేలాపనలు చేస్తే తాటతీస్తాం జాగ్రత్త కేటీఆర్ అని హెచ్చరించారు.బుధవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ తాను డమ్మీ క్యాండిడేట్ అయితే నీ డైనమైట్ క్యాండిడేట్ బోయిన్పల్లి వినోద్ కుమార్ కరీంనగర్ నుంచి మూడో స్థానంలో ఎందుకు కూలబడ్డాడని నిలదీశారు కలుషితమైన థర్డ్ క్లాస్ రామ్ కేటీఆర్ కు మరొక సవాల్ విసిరారు మీకు దమ్ముంటే మళ్ళీ అదే డైనమైట్ వినోద్ కుమార్ ను గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం నుంచి పోటీ చేయించాలని డిమాండ్ చేశారు అదే మూడో స్థానం నుంచి ఎగబాకుతాడా లేక జారుతాడో చూద్దాం అని సవాల్ విసిరారు ఈ విషయంలో కేటీఆర్ వెనక్కి పోవద్దని హెచ్చరించారు ఆరడుగుల బుల్లెట్టు బావ బిల్లా ఎక్కడ తనకు ఎసరు పెడతాడో అని కేటీఆర్ అమెరికా పర్యటన అర్ధాంతరంగా ముగించుకొని వచ్చి గాయ్ గాయ్ గతరగత్తర అవుతున్నారని విమర్శించారు కోటి ఎలుకలను తిన్న జంగపిల్లి వచ్చి ఎలుకలు మంచివే వాటిని ఏమనద్దు అనే రకం కేటీఆర్ అని మండిపడ్డారు.

**నీ కోరిక తీరే సమయం దగ్గరలోనే ఉంది**

ఆరడుగుల బుల్లెట్టు అనుకునే బిళ్ళ ముందు డమ్మీ అయినవ్ ఎగబడి తిరుగుతూ ఆగమాగం అవుతున్న నిన్ను చూసి ప్రజలే ఈ దమ్మి గానికి దూకుడు దురుసుతనం ఎక్కువ అని అసహ్యించుకుంటున్నారని ఆరోపించారు కలెక్టర్ ప్రభుత్వాధికారులపై అటాక్ చేయండి అని తరచూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసే తత్వం నీదని పేర్కొన్నారు నీ సొంత జిల్లా సిరిసిల్ల కలెక్టర్ ను వాడు వీడు అని నోటికి వచ్చినట్లు మాట్లాడే కుసంస్కారివి నువ్వా నీతులు మాట్లాడేదని మండిపడ్డారు సింపతి కోసం శ్రీకృష్ణ జన్మస్థానానికి ఎప్పుడు ఎప్పుడు పోదామా అని ఎదురుచూస్తున్న విషపురుగువి నువ్వు నీ కోరిక తీరే సమయం త్వరలోనే ఉందని అమెరికాలో ఇతర దేశాల్లో శిక్ష వేసినట్లు వేస్తే 1000 ఏండ్ల శిక్ష కూడా తక్కువే నువ్వు చేసిన పాపాలకు అని మండిపడ్డారు తెల్లారి లెస్తే కాంగ్రెస్ ప్రభుత్వం హామీల గురించి నోటికి వచ్చినట్లు ఒర్రుతున్న వాగుడు గానివి నువ్వు అబద్దాలతో మీ బాపు మీ ఆరడుగుల బుల్లెట్టు మీ బావ మీ చెల్లిని మించి డబ్బులు గిన్నిస్ రికార్డు కోసం తండ్లాడుతున్నావని విమర్శించారు నువ్వా కాంగ్రెస్ హామీల గురించి మాట్లాడేది నీకు ఆ అర్హత లేదని హెచ్చరించారు.

**అమాయకులను పొట్టన పెట్టుకున్న రాక్షసులు మీరు**

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకెళ్తున్నదని రాజేందర్ రావు పేర్కొన్నారు 10 సంవత్సరాలు అధికారంలో ఉండి లక్ష కోట్లు కాళేశ్వరం మీద అగ్గిపెట్టిన దొంగ సన్నాసులు మీరు కాదా అని ప్రశ్నించారు ఒక్క చుక్క కాళేశ్వరం నుంచి రాకుండా దేశంలోనే అత్యధిక వరి పంట పండిన రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు ఇది కాంగ్రెస్ పాలన వల్ల కాదంటే బేవర్స్ గాళ్లను ప్రజలు చెప్పు తీసుకొని కొడుతారని మండిపడ్డారు తెలంగాణ ఉద్యమ సమయంలో రెచ్చగొట్టి వందలాది మంది అమాయకులను పొట్టన పెట్టుకున్న రాక్షసులు మీరు అని ప్రశ్నించారు బాధతో తెలంగాణ తపనతో ఇతర కారణాలతో తనువు చాలించిన వారి శవాల మీద గులాబీ కండువా కప్పి సంబరపడ్డోళ్ళు మీరు కాదా అని ప్రశ్నించారు ఇవాళ మళ్లీ శవ రాజకీయాలు చేయడానికి శవాల మీద పేలలేరుకోవడానికి ప్రజల ముందుకు వస్తున్నారని మండిపడ్డారు మీ వైఖరిని చూసే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలే గోడకేసి కొట్టారని ఇప్పుడు అదే పాత రాగం ఎత్తితే చాకలి బండకేసి ఉతుకుతారు జాగ్రత్త కేటీఆర్ అని వెలిచాల రాజేందర్ రావు ఫైర్ అయ్యారు..

# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రతిబింబించేలా దీక్షదివస్



◆ దండుగా కదులుదాం దీక్షా దివస్‌ను సక్సెస్ చేద్దాం

◆ చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకే రవిశంకర్

అక్షరవిజేత,చొప్పదండి:

కరీంనగర్ అల్గునూర్ లో 29న దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం అని,చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.బుధవారం బూరుగుపల్లి బిఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలతో దీక్షా దివస్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సుంకె రవిశంకర్ మాట్లాడుతూ 2009 నవంబరు 26న దీక్ష చేసేందుకు కేసీఆర్ కరీంనగర్‌కు వచ్చారన్నారు.ఆనాడు వలస పాలకుల వివక్షపై స్వరాష్ట్రం కోసం తెలంగాణ పోరాటం చేశామని, ఇప్పుడు మరో పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అసమర్థ పాలన చేస్తుందని విమర్శించారు.కేసీఆర్ నామస్మరణ లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏ మీటింగ్ జరుగడం లేదని, రేవంత్‌రెడ్డి ప్రతి సభలో కేసీఆర్ స్మరణనే చేయడం తప్ప ఆయన ఏమి చేస్తాడో చెప్పడం లేదని విమర్శించారు. దీక్షా దివస్‌ను జయప్రదం చేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆరు మండలాల బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల్కొండలో కుటుంబ సర్వే ఆన్ లైన్ పర్యవేక్షణ



అక్షర విజేత, బాల్కొండ :

బాల్కొండ మండల కేంద్రంలోని ఎంపీడీఓ, ఎమ్మార్వో కార్యాలయాల్లో కుటుంబ సర్వే ఆన్ లైన్ కార్యక్రమాన్ని ఆపరేటర్లు చేయుచున్నారు. ఏఓ గా పర్యవేక్షణలో ఎంపీడీఓ ఆఫీస్ యందు, ఎమ్మార్వో ఆఫీస్ సూపర్వైజర్ పర్యవేక్షణలో పగడ్బందిగా నిర్వహించడం జరుగుతుంది. ప్రతి ఫామ్ ను ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రమేష్, ఆర్ఐ భరత్, ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్ పాల్గొన్నారు.



## కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి ఎంపీడీవో శైలజ రెడ్డి



అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం మండలంలోని కస్తూర్బా గాంధీ వసతి గృహం లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీవో శైలజ రెడ్డి, అన్నారు, బుధవారం నాడు మహేశ్వరంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహాన్ని అకత్మాస్తిగా తనిఖీ చేశారు, హాస్టల్లో విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తున్న తరుదు పరిశీలించారు, హాస్టల్లో వంటగది, కూరగాయలను, ఇతర ఆహార పదార్థాలను పరిశీలించారు,మెన్ ప్రకారం సక్రమంగా ఇస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, విద్యార్థుల హాజరును ప్రశ్నించారు, 73 మంది విద్యార్థులు గైరాహ ఎందుకు అయినారని ప్రిన్సిపల్ ని నిలదీశారు , అందుకు సంబంధించిన వివరాలను చెప్పాలని అన్నారు, స్టాక్ రిజిష్టర్ ను తనిఖీ చేశారు, ఈ కార్యక్రమంలో ఏపీఎం సత్యనారాయణ, ప్రిన్సిపాల్, టీచర్స్ పాల్గొనరు .



## బాల్య వివాహాల ముక్త్ కార్యక్రమాన్ని నిర్వహించిన అధికారులు



అక్షర విజేత, మెండోరా :

మెండోరా మండలంలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థినిలు, దూద్గాం గ్రామంలోని సిఎస్ఐ పాఠశాల విద్యార్థులతో కలిసి బుధవారం గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల ప్రత్యేక అధికారి షరీఫ్ పిల్లలతో మాట్లాడుతూ బాల్య వివాహాలను చేయరాదని బాల్య వివాహాలు చేయడం వలన కలుగు దుష్పరిణామాలను సమావేశంలో వివరించారు. అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే వివాహానికి అర్హులన్నారు. వివాహ చట్టం 2006 ప్రకారం ఎవరైనా మైనర్లకు వివాహం చేస్తే చెట్టరీత్యా శిక్షించబడతారన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎంపీఓ భరత్, సెక్రటరీ శ్రీనివాస్, శేఖర్, అంగన్వాడి కార్యకర్తలు ప్రేమ, రోజీ హెలెన్, లక్ష్మి, చిన్నమ్మ, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, వీడిసి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పాలనలో చేసిన సర్వేకు, కాంగ్రెస్ ప్రభుత్వ చేస్తున్న సర్వేకు పోలికే లేదు



అక్షర విజేత, మోర్తాడ్ :

బాల్కొండ నియోజకవర్గంలోని మండల కేంద్రమైన వేల్పూర్ సర్వే అధికారులు మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే ఇంటికి, సర్వే చేసేందుకు అధికారులు వెళ్లగా కులగనల సర్వే చేస్తున్న అధికారులను ప్రశ్నించడమే కాకుండా సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పిన తర్వాతనే సర్వే చేయాలని అనడం మాజీమంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆయన హోదాకుతగ్గట్లు లేదని, వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసారెడ్డి, కాంగ్రెస్ నాయకులు రమేష్, రెడ్డోల్ల మహేందర్, బద్దం మహేందర్, సాయి క్రిష్టాలు అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో సైతం చేసిన సర్వేలో టీవీ ఫ్రిడ్జ్, బైకులు, వాహనాలు, సర్వేలో వివరాలు సైతం సేకరించడం జరిగిందని, సాధారణ అంశాలు పరిగణలోకి తీసుకొని సంక్షేమ ప్రజల పథకాలు ఎగ్గొట్టేందుకే బిఆర్ఎస్ పాలనలో సర్వే కుట్రపూరితంగా జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కుల గణనసర్వే ద్వారా ప్రతి ఒక్కరికి, సంక్షేమ అభివృద్ధి పథకాలలో, ఉద్యోగాలలో, రాజకీయాలలో రిజర్వేషన్లు కల్పించేందుకే సర్వే కొనసాగిస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేములప్రశాంత్ రెడ్డి మితిమీరి మాట్లాడారని వారన్నారు. బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి వెంటనే సీఎం రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని,లేకుంటే బాల్కొండ నియోజకవర్గంలో ఆయనను తిరగనివ్వమని వేల్పూర్ మండల కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.

## మత్తు పదార్థాల పై ప్రత్యేక నిఘా




అక్షర విజేత సిద్దిపేట

వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సిద్దిపేట పట్టణంలో ఉన్న పాన్ షాప్స్ బస్టాండ్ మరియు అనుమానాస్పద ప్రదేశాలలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు మరియు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట వన్ టౌన్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.



## కోట్ల నకిలీ మందులు స్వాధీనం

జోడస్ కంపెనీలో డ్రగ్స్ కంట్రోల్ అధికారులు తనిఖీలు



అక్షర విజేత గజ్వేల్ :

తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు1.33 కోట్ల రూపాయల విలువగల యాంటీబయోటిక్స్ ను స్వాధీనం చేసుకున్న ఘటన సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం కరకపట్ల గ్రామం లోని జోడస్ ఎక్స్పోజింగ్ ప్రైవేట్ లిమిటెడ్ లో చోటుచేసుకుంది. ఇతర ఫార్మసిటికల్ కంపెనీలు తయారుచేసిన ఉత్పత్తులను తాము ఉత్పత్తి చేసినట్లుగా యాంటీబయోటిక్స్ ను అని అనధికారిగంగ ప్యాకింగ్ చేసి రష్యాకు తప్పుగా విమర్తి చేసినట్లు తెలుస్తుంది. విశ్వసనీయ సమాచారం మేరకు డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారులు జోఢస్ ఎక్స్ ఫామ్ ప్రైవేట్ లిమిటెడ్ తయారు కేంద్రంపై దాడులు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న యాంటీబయోటిక్స్ నిలువలను గుర్తించి సీజ్ చేశారు.

## శివంపేట గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్‌చిలుమూల సువాసిని రెడ్డి!!



అక్షర విజేత ,శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయాన్ని మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం గ్రంథాలయం పూర్తి వివరాలను లైబ్రరీ మేడం అర్చనను అడిగి తెలుసుకున్నారు. గ్రంథ పాఠకులు మరియు లైబ్రరీ మేడం కోరిక మేరకు నూతన ఫర్నిచర్ మంజూరు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. వారి కోరిక మేరకు త్వరలోనే మంజూరు చేస్తానని మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సువాసన రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంశీకృష్ణ, లైబ్రరీన్లు జే యాదగిరి, స్వామి ,అర్చన, మరియు గ్రంథ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయం లో మాలాధారణలు



అక్షరవిజేత,చొప్పదండి:

చొప్పదండి పట్టణ కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయంలో అయ్యప్ప భక్తులకు మాలాధారణలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్ తెలిపారు.ఈ సందర్భంగా నేడు కరీంనగర్, చొప్పదండి పట్టణానికి కి చెందిన పలువురు భక్తులకు అయ్యప్ప స్వామి దీక్షలను ఆలయ అర్చకులు బ్రహ్మ శ్రీ చరణాచార్యులు చే మాలధారణ తీసుకోవడం జరిగిందన్నారు.మాలాధారణ వేసుకునే భక్తులందరికి ఈ సంవత్సరం నుండి అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం, ఉపాధ్యక్షులు ఎలిగేటి రాములు, బత్తిని ప్రశాంత్ భక్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు చేయించిన చరిత్ర బిఆర్ఎస్ నాయకులది

- అక్రమ కేసులపై చర్చకు సిద్ధమా..?
- డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి



**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :**

గడిచిన పది సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ కార్యకర్తలపై, తమ వద్దకు సమస్యలో గురించి వచ్చిన ప్రజలపై దాడులు చేయించిన ఘనత మాజీ మంత్రి, బాల్కొండ శాసనసభ్యుడు ప్రశాంత్ రెడ్డిది అని డిసిసి అధ్యక్షుడు, రాష్ట్ర సహకారా యూనియన్ లిమిటెడ చైర్మన మానాల మోహన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, బిఆర్ఎస్ కార్యకర్తలపైన దాడులు చేయిస్తుందని విమర్శలు చేస్తున్నారని, కానీ కాంగ్రెస్ పార్టీ గాంధీయవాదంతో ముందుకు వెళ్లే పార్టీ అని, కార్యకర్తల గురించి ఆలోచించే పార్టీ అని, ఏ రోజు కూడా బిఆర్ఎస్ కార్యకర్తలపై దాడులకు గాని, వాగ్వాదాలకు గాని వెళ్లలేదని అక్రమ కేసులు పెట్టలేదని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆర్మూర్ జీవన్ రెడ్డి గాని, బాల్కొండ ప్రశాంత్ రెడ్డి గాని, నిజామాబాద్ రూరల్ బాజిరెడ్డి గోవర్ధన్ గాని ఎన్ని రకాలుగా ఎంతమందిపై అక్రమ కేసులు పెట్టారో, ఎంతమంది కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు చేయించారు మా వద్ద జాబితా ఉందని, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఏ ఒక్క బిఆర్ఎస్ కార్యకర్తపై అక్రమ కేసులు గాని, దాడులు జరగలేదని వీటిపైన ఎప్పుడు నిర్ణయించిన బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని బిఆర్ఎస్ నాయకులకు సవాల్ చేశారు. ఆర్మూర్ లో ఒక సర్పంచ్ ను తప్పుడు ఆరోపణలతో జైలుకు పంపిన నీచ చరిత్ర బిఆర్ఎల్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డిది అని, అదేవిధంగా మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మానాల గ్రామంలో దసరా పండుగ రోజున యువకులు తోపులాటలు చేసుకుంటే, దానిని రాజకీయం చేసి ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టించిన నీచ చరిత్ర నీది అని ఆయన ఆరోపించారు. నీవు పాలెం గ్రామానికి వెళ్ళినప్పుడు ఒక రైతు మా గ్రామానికి పని కావాలి అని మీ దగ్గరికి వస్తే, మీ దగ్గర ఉన్న అనుచరులతో అతనిపై కేసులు పెట్టించి జైల్లో పెట్టి నీవాళ్లతో కొట్టించిన చరిత్ర ప్రశాంత్ రెడ్డిది అని, ముప్కాల్ గ్రామంలో తండ్రి కొడుకులపై గంజాయి కేసు పెట్టించిన ఘనత ప్రశాంత్ రెడ్డిది అని, బాల్కొండ గ్రామంలో ప్రశాంత్ రెడ్డి ఇఫ్తార్ విందుకు వస్తున్న సందర్భంలో తమ సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన మైనారిటీ సోదరులపై అక్రమ కేసులు పెట్టించాడని, 10 సంవత్సరాలు రౌడీయిజం దౌర్జన్యాలు చేసిన ప్రశాంత్ రెడ్డి అక్రమ కేసులు వేధింపుల గురించి మాట్లాడడం చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టే ఉందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజా పాలన నడుస్తుందని కానీ, బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాక్షస పాలన నడిచిందని, ఎమ్మెల్యే తప్ప ఏ వ్యక్తి కూడా అధికారుల దగ్గరికి వెళ్లడానికి భయపడే వాడిని కానీ ప్రస్తుతం ఎవరైనా సరే అధికారుల దగ్గరికి వెళ్లి పని చేయించుకుంటున్నారని, గతంలో కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టించి తమ పార్టీలోకి లాక్కున్న వ్యక్తులు ప్రశాంత్ రెడ్డి అని ఆయన అన్నారు. గత 25 రోజులుగా ప్రశాంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్టు అబద్ధాలు ఆడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని, కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ ఇవ్వదని బిఆర్ఎస్ నాయకులు చెప్పడం ద్వారా ఎంతో మంది రైతులు భయాందోళనకు గురై వడ్లను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకోవడం జరిగిందని, ఇప్పుడు బోనస్ వస్తున్న సందర్భంలో రైతులు నష్టపోయామని బాధపడుతున్నారని, ఈ బాధకు బిఆర్ఎస్ నాయకులు కారణం కదా అని ఆయన ప్రశ్నించారు. ప్రజలకు సేవ చేయడమే అభివృద్ధి ఫలాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ ముందున్న లక్ష్యాలని టిఆర్ఎస్ నాయకులు గ్రామ సింహాలవలే ఎంత మొరిగిన పట్టించుకోకుండా ప్రజలకు చేసె మేలు చేసి తీరుతామని మానాల మోహన్ రెడ్డి అన్నారు. కేసీఆర్ ప్రజలను విదేశాలకు పంపుతా అని బ్రోకర్ పనీ చేస్తే ఆర్మూర్ జీవన్ రెడ్డి ఇంకోరకంగా బ్రోకర్ఇజం చేశాడని కానీ ఈరోజు కాంగ్రెస్ పార్టీ నాయకులను బ్రోకర్ లు అని చెప్పడం వారి సిగ్గులేని తననికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ నాయకులపై, పార్టీపై గాని విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న దీక్ష దివాస్ అనేది ఒక దొంగ దీక్ష అని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం రావడానికి ముఖ్య కారణం ఎంతోమంది యువకులు ప్రాణాలర్పించడమని సోనియాగాంధీ తెలంగాణ ప్రజల కష్టాలను చూసి ప్రజల కోరిక మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కానీ, కేసీఆర్ చేసిన దొంగ దీక్ష వల్ల కాదని, కేసిఆర్ దీక్ష సమయంలో ఆసుపత్రిలో ఉన్నప్పుడు ఏమేమి తిన్నాడో ప్రజలందరికీ తెలుసని, బిఆర్ఎస్ నాయకులు చేస్తున్నది దీక్ష దివాస్ కాదని దొంగ దీక్ష దివాస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతా రెడ్డి రాజారెడ్డి, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్, జిల్లా ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు వేణురాజ్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాజ నరేందర్ గౌడ్, మాజీ బీసీ సెల్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, జిల్లా ఫిషర్ మన్ చైర్మన్ శ్రీనివాస్, నగర ఎస్టీ సెల్ అధ్యక్షులు సుభాష్ జాదవ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నర్సింగ్ రావు, సాయికుమార్ పాల్గొన్నారు.

## బాల్య వివాహాల ముక్త్ కార్యక్రమాన్ని నిర్వహించిన అధికారులు



**అక్షర విజేత, మెండోరా :**

మెండోరా మండలంలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థినిలు, దూద్గాం గ్రామంలోని సిఎస్ఐ పాఠశాల విద్యార్థులతో కలిసి బుధవారం గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల ప్రత్యేక అధికారి షరీఫ్ పిల్లలతో మాట్లాడుతూ బాల్య వివాహాలను చేయరాదని బాల్య వివాహాలు చేయడం వలన కలుగు దుష్పరిణామాలను సమావేశంలో వివరించారు. అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే వివాహానికి అర్హులన్నారు. వివాహ చట్టం 2006 ప్రకారం ఎవరైనా మైనర్లకు వివాహం చేస్తే చెట్టరీత్యా శిక్షించబడతారన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎంపీఓ భరత్, సెక్రటరీ శ్రీనివాస్, శేఖర్, అంగన్వాడి కార్యకర్తలు ప్రేమ, రోజీ హెలెన్, లక్ష్మి, చిన్నమ్మ, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, వీడిసి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



**అక్షర విజేత, మోర్తాడ్ :**

వరి ధాన్యానికి (సన్న) క్వింటాల్ కు 500 బోనస్ అందిస్తున్నందున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూత్యాల రాములు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పల అశోక్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షు లు జక్కం అశోక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జెడి చిన్న గంగారం, తాజా మాజీ ఎంపీపీ శివలింగు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ లడ్డు గిర్మాజీ గంగాధర్, జిల్లా మైనార్టీ నాయకులు ఎండి నశీర్, సీనియర్ నాయకులు విక్రమ్ గౌడ్, ఏఎంసి డైరెక్టర్ మహిపాల్ రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులు సాగు చేసే సన్నం వరి ధాన్యానికి క్వింటాల్కు 500 బోనస్ రైతులకు చెల్లిస్తామని సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చి, నెరవేర్చారని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలనే కాకుండా, హామీలను కూడా అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో తీసుకు వెళ్తారని, రైతులకు, ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలు అందిస్తూ అభివృద్ధికి తోడ్పడుతున్నారని అన్నారు.

# బాల్యవివాహాలను నిర్మూలిద్దాం బాలల బంగారు భవిష్యత్తును కాపాడుదాం



## ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి. ప్రియాంక

**అక్షర విజేత గజ్వేల్ :**

బాల్యవివాహలను నిర్మూలద్దాం బాలల బంగారు భవిష్యత్తును కాపాడుదాం అని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ బి. ప్రియాంక పిలుపునిచ్చారు. మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రజ్ఞాపూర్ లో ఏర్పాటుచేసిన న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతూ బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను అందరికీ అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి బాల్య వివాహాలు నిర్మూలించాలని మన దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తయినప్పటికీ ఇంకా బాలవివాహాలు జరగడం చాలా బాధాకరమని బాల్యవివాహాల వల్ల అమ్మాయి, అబ్బాయి జీవితాలు నాశనం అవుతున్నాయని, సంబంధిత అధికారులు బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకి వివాహం చేస్తే పెళ్లి కుమారునికి వారి తల్లిదండ్రులకు పెళ్లిలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసింది. మైనర్ బాలికను వివాహం చేసుకొని తనతో సంసారం చేసిన భర్తకు ఫోక్స్ చట్టం కింద పది సంవత్సరాలు జైలు శిక్ష పడే అవకాశం ఉంటుందని చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుకునే వయసులోనే వివాహం చేసి చిన్నారుల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారని రాష్ట్ర ప్రభుత్వం బాల్యవివాహాలను అడ్డుకట్ట వేసేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతుందని ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు ఎవరి దృష్టికి వచ్చిన హెల్ప్ లైన్ నెంబర్ ల ద్వారా వెంటనే సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు. బాల్య వివాహం నేరం చట్టం ప్రకారం శిక్షార్హులు, బాల్య వివాహం చేసిన.. చేసుకున్న.. ప్రోత్సహించిన రెండేళ్ల జైలు లక్ష రూపాయల జరిమానా అనే నినాదాలతో తల్లిదండ్రుల్లో విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని బాల్యవివాహాలు చట్టవిరుదమని పిలునిచ్చారు.

ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారదా అధ్యక్షత విహించగా సీఐ సైదా నాయవాదులు ఎల్లం, గఫర్ లీగల్ సర్వీస్ సిబ్బంది నర్సింహా చారి పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శివంపేట నూతన ఎస్సై మధుకర్ రెడ్డినీ కలిసిన మండల పత్రిక విలేకరులు!



**అక్షర విజేత, శివంపేట.**

శివంపేట మండలానికి నూతనంగా నియమితులైన ఎస్సై మహిపాల్ రెడ్డిని శివంపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొడ్డు రవి ఆధ్వర్యంలో ఎస్ఐ మైపాల్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పత్రిక విలేకరులు పోచ గౌడ్, వెంకటస్వామి ముదిరాజ్, బాలేష్ ,నటరాజ్ గౌడ్, మహేష్ గౌడ్, రాజు స్వామి, ప్రకాష్ స్వామి, కిషోర్ గౌడ్, వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవో సభ్యత్వ నమోదు, గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు



**అక్షర విజేత, మోర్తాడ్ :**

భీంగల్ పట్టణ కేంద్రంలో టీఎన్జీవో సభ్యత్వ నమోదు, వీఆర్ఏ వివిధ శాఖల ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు, జిల్లా కార్యాలయం నందు గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసినట్లు టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ అన్నారు. ఉద్యోగులందరూ సంఘటితంగా తమ హక్కుల సాదనకై ఉద్యమాలు చేస్తూ కృషి చేయాలన్నారు. టిఎన్జీవో జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన అనంతరం భీంగల్ పట్టణానికి విచ్చేసి లింబాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భీంగల్ యూనిట్ పక్షాన టీఎన్జీవో జిల్లా అధ్యక్షులుగా సుమన్ కుమార్ ను నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లా కార్యదర్శిగా శేఖర్ లకు పూల బోకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో అసోసియేషన్ ప్రెసిడెంట్ చిట్టి నారాయణరెడ్డి, టీఎన్జీవో కేంద్ర కార్యదర్శి పోలా శ్రీనివాస్, జిల్లా కోశాధికారి సుంకరి దినేష్ బాబు, ముఖ్య సలహాదారులుగా వనమాల సుధాకర్, భీంగల్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్, నాగరాజు, ఉపాధ్యక్షులు కుంట శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి పురాస్తూ నరేష్, ఎడిపెల్లి రవికుమార్, బొంపల్లి సృజన్ కుమార్, వివిధ శాఖల ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని మోదీని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రతినిధుల బృందం బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని శాలువాతో సత్కరించించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని ప్రజా సమస్యలు, తెలంగాణలో పార్టీ భవిష్యత్తు, రాబోయే స్థానిక ఎన్నికల గురించి చర్చించడం జరిగిందన్నారు. భవిష్యత్ కార్యాచరణపై ఎమ్మెల్యేలకు, ఎంపీలకు దిశనిర్దేశం చేసినట్లు తెలిపారు. తెలంగాణకు చెందిన 18 మంది బిజెపి ప్రతినిధులు ప్రధానమంత్రితో సమావేశం కావడం రాష్ట్ర అభివృద్ధి పథాన్ని బలోపేతం చేయడం, కీలకమైన ప్రాంతీయ సమస్యలను పరిష్కరించడంపై బిజెపి చిత్తశుద్ధిని తెలియజేస్తుందని తెలిపారు.



## సీఎం రేవంత్ రెడ్డిని కలిసినా కరుణాకర్ రెడ్డి



అక్షర విజేత మహేశ్వరం

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, సోదరుడు కుమార్తె వివాహానికి హాజరైన మాజీ ఎంపి గడ్డం రంజిత్ రెడ్డి, తుమ్మలుర్ మాజీ సర్పంచ్రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కరుణాకర్ రెడ్డి, మరియు యువ నాయకులు ప్రదీప్ రెడ్డి

## కాంగ్రెస్ అగ్రనేతలను దూషిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టింగులు

- బీజేపీ మండల నేతపై యువజన కాంగ్రెస్ ఫిర్యాదు
- కేసు నమోదు చేసిన తిమ్మాపూర్ ఎస్ఐ వివేక్




అక్షరవిజేత,మానకొండూర్:

కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీలను తూలనాడుతూ సామాజిక మాధ్యమాల్లో వీడియో పోస్టింగ్ లు పెట్టి తిమ్మాపూర్ మండలానికి చెందిన బీజేపీ మండల మాజీ అధ్యక్షునిపై తిమ్మాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు రేవంత్ రెడ్డి సర్కార్ చేపట్టిన కుల గణనను వ్యతిరేకించడమే కాకుండా కుల గణనకు మద్దతు తెలిపిన పార్లమెంట్ లో కాంగ్రెస్ పక్ష నేత రాహుల్ గాంధీ రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీని కించపర్చే విధంగా బూతులు తిడుతూ సదరు బీజేపీ నేత సోషల్ మీడియాలో పోస్టింగులు పెట్టారు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను రాష్ట్ర నేతలను దూషించిన బీజేపీ నేతపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ యువజన కాంగ్రెస్ తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు చెన్నబోయిన రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి రమేశ్ ఆశిక్ పాషా మాచర్ల అంజయ్య మెరుగు మోహన్ వరాల అనిల్ తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు ఈ ఫిర్యాదు మేరకు తిమ్మాపూర్ ఎస్ఐ వివేక్ కేసు నమోదు చేశారు.

# అయ్యప్ప పడి పూజలో పాల్గొన్న అందెల శ్రీరాములు యాదవ్

### ఆపదలను తీర్చే దైవం హరిహర సుతుడు అయ్యప్ప అందెల





అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం నియోజకవర్గం హర్షగూడ గ్రామంలో రూప్ సింగ్,పదునెట్టాంబడి మహా పడిపూజ మహోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, హాజరై అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు, మాట్లాడుతూ హరిహర సుతుడు అయ్యప్పను కొలవడం ద్వారా ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు చేకూరుతాయని.. చేపట్టే ప్రతి పనిలో విజయం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ బరిగల హేమలత రాజు గౌడ్ , కౌన్సిలర్లు శివకుమార్ గౌడ్, రాజామోని రాజు ముదిరాజ్, బిజెపి సీనియర్ నాయకులు రవి నాయక్, శ్రీధర్ గౌడ్, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టర్, డీఈవోలపై కోర్టు ధిక్కరణ కేసు నమోదు

### - హైకోర్టు ఉత్తర్వులను ఉద్దేశ పూర్వకంగా పెడ చెవిన పెట్టిన కలెక్టర్, డీఈవో.



అక్షరవిజేత,మానకొండూర్:

కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం వేగురుపల్లి పాఠశాల కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం రాజయ్య ను విధుల నుండి "సస్పెండ్" చేయడం తో తెలంగాణ హైకోర్టు ను ఆశ్రయించడం జరిగింది స్పందించిన తెలంగాణ హైకోర్టు నాలుగు వారాల గడువు లో తిరిగి పునర్: నియామకం చేయాలంటూ ఆదేశాలను జారీ చేసింది హైకోర్టు ఉత్తర్వులను తుంగలో తొక్కి పైశాచిక ఆనందం పొందడం తో విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం తో పాటు గా కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా విద్యా శాఖ అధికారి జనార్ధన్ రావు మానకొండూర్ ఇన్ చార్జీ యంఈఒ మియాపురం మధుసూధనాచారీ లపై హైకోర్టు లో "కోర్టు ధిక్కరణ కేసు" నమోదు చేసినట్లు ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం రాజయ్య తెలిపారు "సస్పెన్షన్" ఎత్తివేసి పునర్నియామకం చేయాలంటూ హైకోర్టు



ఉత్తర్వులు జారీ చేసి నాలుగు వారాలు గడువు పూర్తి అయి ఆరు వారాలు కావడం జరిగిందని కోర్టు ఉత్తర్వులను సదరు అధికారులు కాలయాపన చేయడం గమనార్హం కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి డీఈవో జనార్ధన్ రావు మానకొండూర్ ఇన్ చార్జి ఎంఈఓ మియాపురం మధుసూధనాచారీ ల నిర్లక్ష్య వైఖరి కి నిదర్శనం గా భావించవచ్చు హైకోర్టు ఉత్తర్వులను ఉద్దేశ పూర్వకంగా పెడ చెవిన పెట్టడం జరిగింది ఇచ్చిన గడువు ముగిసిన తరువాత హైకోర్టు లో "కోర్టు ధిక్కరణ కేసు" రిజిస్టర్ కావడం జరిగింది.

# ఆహార పదార్థాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### -అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో విద్యార్థులకు అందించే భోజనం కలుషితం కాకుండా జాగ్రత్తలు పాటించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా నిర్దేశిత మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందించాలని అన్నారు. రుద్రూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని, అంగన్వాడి సెంటర్ ను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. స్టోర్ రూమ్ లో నిల్వ చేసిన పదార్థాలను పరిశీలించారు. భోజనం తయారీ కోసం నాణ్యమైన ఆహార పదార్థాలను వినియోగించాలని, కాలం చెల్లిన, నాసిరకం పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వాడకూడదని హితవు పలికారు. వంటలు తయారు చేసే సమయంలో శుభ్రత పాటించాలని, ప్రతీ వంటకంపై మూతలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. భోజనం వండేందుకు వినియోగిస్తున్న ప్రతి ఆహార పదార్థాన్నీ అనునిత్యం విధిగా పరిశీలించాలని అన్నారు. స్థానికంగా ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తేవాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# బిచ్కుంద మండలంలో 'బెల్ట్'షాపులు జోరు ప్రజల ఆరోగ్యం బేఖాతరు

- వైన్స్ నిర్వాహకుల అండదండలతో బెల్ట్ షాపులపై దాడులు, కేసులు నమోదు చేయని ఎక్సైజ్ అధికారులు
- బస్టాండ్ సమీపంలో ఉన్న వైన్స్ తొలగించాలన్న పట్టించుకోని అధికారులు



అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గం

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలో బెల్ట్ షాపుల దందా జోరుగా కొనసాగుతుంది. బిచ్కుంద మండల కేంద్రంలోని రెండు వైన్స్ ల ద్వారా మద్యం బెల్ట్ షాపులకు రోజు భారీ ఎత్తున తరలించడం జరుగుతుంది. ప్రజల ఆరోగ్యం తమకు సంబంధం లేదని ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారు. బిచ్కుంద మండలంలో మంచినీరు దొరకని గ్రామం ఉందేమో గాని మద్యం దొరకని గ్రామం లేదు. ఇంత జరుగుతున్న ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఎన్నోసార్లు దినపత్రికలు కథనాలు వచ్చిన ఎక్సైజ్ అధికారులు ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు తమ మొండి వైఖరిని మాని షాపులపై దాడులు ఇప్పటికైనా బస్టాండ్ సమీపంలోని వైన్స్ తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.



# బోధన్‌లో బాల్య వివాహ విముక్తి ర్యాలీ, మానవహారం





**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :**

భారత ప్రభుత్వం పిలుపు మేరకు మహిళ శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బోధన్ మండలంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జూనియర్ కళాశాల) విద్యార్థిని విద్యార్థులచే బాల్య వివాహ విముక్తి భారతదేశం అనే నినాదంతో ర్యాలీ, మానవహారం, ప్రతిజ్ఞ అదేవిధంగా అవగాహన కార్యక్రమం నిర్వహించుటకు ఐసిపిఎస్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం, ఐసిడిఎస్ బోధన్ ప్రాజెక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిహెచ్ఈడబ్ల్యు జిల్లా మిషన్ సమన్వయ కర్త పి.స్వప్న మాట్లాడుతూ చిన్న వయస్సులోనే వివాహాలు జరగడం వల్ల ఆడ పిల్లలు అనారోగ్యం పాలవుతారు. చిన్న వయస్సులోనే సంబంధిత, సంపర్కంతో బాటు గర్భవతులు కావడం, దీనితోబాటు హెచ్ఐవి, రక్త హీనత సోకడానికీ, భగంధరమనే వ్యాధి రావడానికి (సన్నని నాళంలా వ్యాపించే కురుపు) ఎక్కువ అవకాశం ఉందన్నారు. ఈ బాలికలకు హోదా, శక్తి, పరిణతి లేకపోవడం వలన గృహ హింసకు, వ్యక్తుల వేధింపులకు, సామాజికంగా విడిగా ఉండటం వంటి పరిస్థితులకు గురౌతారు. బాల్య వివాహాల వలన చాలా మటుకు వారి చదువు ఆగిపోవడం, లేదా అర్ధవంతమైన పనిలేకపోవడం వలన పేదరికాన్ని అనుభవించవలసి వస్తుందన్నారు. బాల్య వివాహం లింగ వివక్ష, జబ్బులు, బీదరికమనే క్లిష్టమైన విషవలయంగా నిర్లక్ష్యానికి లోనవుతున్నారని అన్నారు. లేత వయస్సులో వివాహాలు జరగడం వల్ల కాన్పు కష్టం కావటం వల్ల ప్రసూతి మరణాలు, శిశు మరణాలు అధిక శాతంలో ఉన్నాయని వాటిని తగ్గించుకోవడం లక్ష్యంగా పెట్టుకోవాలని వివరించారు. ఐసిడిఎస్ ఇంచార్జ్ సిడిపిఓ రాధిక మాట్లాడుతూ బాల్యవివాహాలు జరుగుతున్నట్టు మీకు తెలిస్తే సమాచారం అందించాలని, అదేవిధంగా చదువుపట్ల శ్రద్ధ చూపించాలని, లక్ష్యాలను సాధించేలా ప్రయత్నాలు చేయాలని, తల్లిదండ్రులకు నమ్మకం కలిగే విధంగా పిల్లలు వ్యవహరించాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ ఆసియా, గోపి లక్ష్మి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బాలచందర్, అంగన్వాడి టీచర్లు పుష్ప, శ్యామల, కళావతి, జమున, రాణి, కనిస్, అనిస్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**అక్షర విజేత, మోర్తాడ్ :**

ఆలూరు మండలంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆర్మూర్ అసెంబ్లీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ స్కూల్ కావాలని అసెంబ్లీ సాక్షిగా ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ మాట్లాడడం జరిగిందని, అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి గార్లకు ఆర్మూర్ అసెంబ్లీలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కావాలని వారికి పలు దఫాలుగా లేఖలు రాయడం జరిగిందని, లేకుంటే నా పేద విద్యార్థుల కోసం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తానని అసెంబ్లీలో మాట్లాడం జరిగిందన్నారు. దానికి అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయడం వలన ఈ అసెంబ్లీలో పేద విద్యార్థులకు న్యాయం చేకూరిందని ఆర్మూర్ అసెంబ్లీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మండల అధ్యక్షులు గంగాధర్, మల్లయ్య, ప్రళయతేజ్, సురేష్, చింటూ, హరీష పాల్గొన్నారు.

## రిక్వెస్ట్ బస్ స్టాప్ కోరకు ఆర్టీసీ డిపో మేనేజర్ వినతిపత్రం



**అక్షరవిజేత,దేవరకొండ**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ఎస్టి ట్రైబల్ గురుకుల హాస్టల్ చెన్నారం పరిధిలోగల దేవత్పల్లి గేట్ వద్ద ఎక్స్ ప్రెస్ రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు కోసం హాస్టల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ డా బుర్రి.వెంకన్న ఆధ్వర్యంలో పేరెంట్స్ కమిటీ సభ్యులతో కలిసి దేవరకొండ డిపో మేనేజర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందిభారత రాజ్యాంగ దినోత్సవన్ని పురస్కరించుకుని ప్రజలకు ప్రజా రవాణా . తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మహాలక్ష్మి పథకం ద్వారా తెలంగాణ. రాష్ట్ర ప్రభుత్వం.ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచితంగా రవాణా సేవలు అందిస్తున్నందుకు గాను తెలంగాణ ప్రభుత్వానికి.ఆర్టీసీ సిబ్బందికి డిపో మేనేజర్ ను అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ డిఎం కు శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జిల్ల రాములు, ఖండే ల వెంకన్న మేదరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ధర్నాచౌక్ లో డిసెంబర్ 6న వరంగల్ పట్టణంలో జరిగే జనసభను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం కరపత్రం ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా నాయకులు ఖజా మొయినుద్దీన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేసే పరిస్థితి కనిపించడం లేదని, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రతరమవుతుందన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాన్ని సన్నగిల్లుతున్నాయని, రైతు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని, గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి మూలంగా చిన్నా సన్నకారు రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అందడం లేదు మహిళలకు రక్షణ ప్రశ్నార్ధకంగా మారిందని హత్యలు, అత్యాచారాలు పెరుగుతున్నాయని, కుల దురంకార హత్యలకు తెలంగాణ కేంద్రంగా మారిందన్నారు. పోడు భూముల సమస్య పరిష్కరించలేదని, ఆదివాసి గిరిజన అభద్రత భావంతో బతుకుని వెళ్లదీస్తున్నారు. విద్యార్థులు రోడ్డుకు పైకి రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని, విద్యారంగం నిర్వీరయం చేయబడుతుందన్నారు. ప్రజలకు వైద్యం అందిన ద్రాక్షలాగా మారిందని, వైద్య రంగాన్ని రక్షణ చేయాల్సిన అవసరం ఉందని, అసంఘటిత కార్మికుల్లో కష్టాలు సుడిగంగలలో కన్నీరు పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని ప్రభుత్వం ఇవ్వడం లేదని, చెరువులు, కుంటలు, సహజ వనరులను, ప్రభుత్వ భూములను, పెద్దలు కబ్జాలు చేస్తున్నారని, వాటి రక్షణకు పోనుకోవాలని అన్నారు. ఇలా ప్రతి




రంగంలో నిర్వీర్యం చేయబడుతున్న రాష్ట్ర అభివృద్ధి వైపు కాకుండా, తిరోగ్రామం వైపు వెళుతుందని గత ప్రభుత్వం అనుసరించిన విధానాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తూ ఇచ్చిన హామీలను నేటికీ అమలు కావడం లేదన్నారు. ఇలాంటి సమయంలో చైతన్యమైన తెలంగాణ కోసం మళ్లీ పోరాటాలు చేయాలనే జనసభలు జరుగుతుందని అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఏ రాష్ట్ర నాయకులు కిరణ్ కుమార్, కార్మిక సంఘం నాయకులు ఇందూరు రాజయ్య , ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి జ్వాల, జిల్లా నాయకులు శేఖర్, అజయ్, నవీన్, మేఘన, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు కుమార్తె వివాహం



**అక్షర విజేత రాజేంద్రనగర్**

శంషాబాద్ లోని జిఎంఆర్ అరీనా కళ్యాణవేదికగా సీఎం రేవంత్ రెడ్డి సోదరుడి కుమార్తె వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. రేవంత్ రెడ్డి సోదరుడు జగదీశ్వర్ రెడ్డి, రజిత దంపతుల కూతురు రుత్విక రెడ్డి, అభిజిత్ రెడ్డిల వివాహ మహోత్సవానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు..మంత్రి సీతక్క, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు, పలువురు నేతలు హాజరయ్యారు. వధూవరులకు పుష్పగుచ్ఛాన్ని అందించి, శుభాకాంక్షలు తెలిపి వారిని నిండు మనసుతో ఆశీర్వదించారు.



# కొండేటి తల్లి పాలు తాగి రోమ్ము గుద్దే మాటలు మానుకో



**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, యువజన కాంగ్రెస్ మండల నాయకులు కుల్ల యాకాంతంలి**

**అక్షర విజేత వర్ధన్నపేట**

కార్యకర్తగా నిన్ను అక్కున చేర్చుకుని పిలిచి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేను చేసిన కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీపై తప్పుడు వ్యాఖ్యలు చేయడమంటే తల్లి పాలు తాగి రొమ్ము గుద్దడమేనని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కూల్ల యాకాంతం అన్నారు. బుధవారం సంయుక్త ప్రకటనలో వారు మాట్లాడుతూ వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ రాజ్యాంగ అవతరణ వేడుకల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలపై వారు మండిపడ్డారు. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో పార్టీని, తనను నమ్ముకున్న కార్యకర్తలను వదిలేసి బీజేపీలోకి వెళ్లిన కొండేటికి కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు. ఈ రోజు అనుభవిస్తున్న పదవులకు, గుర్తింపుకు , నీ రాజకీయ జన్మకు కారణం కాంగ్రెస్ పార్టీ అనే విషయాన్ని మరిచి మాట్లాడేందుకు కొండేటి శ్రీధర్ సిగ్గు పడాలని వారు విమర్శించారు.సిగ్గుమాలిన వ్యాఖ్యలు చేసి నీవు రాజకీయ పబ్బం గడుపుకుంటున్న పార్టీ పెద్దల మెప్పు పొందుతావేమో గాని కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే నీ కుటుంబ సభ్యులే నిన్ను చీదరించుకుంటారనే విషయాన్ని కొండేటి గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు.దేశంలో దళిత,గిరిజన,బీసీ ,మైనారిటీ వర్గాలను ఆదరించి సమాజంలో ఆత్మగౌరవంతో బ్రతికేందుకు అవసరమైన కనీస అవసరాల్కైన కూడు,గూడు ,గుడ్డను సమకూర్చుకునే విధంగా బీద ప్రజల సంక్షేమాన్ని సాధించి పెట్టింది కాంగ్రెస్ పార్టీ కాబట్టే దశాబ్దాల కాలం ఈ దేశాన్ని పాలించిన విషయం కొండేటి శ్రీధర్‌కు మరోసారీ గుర్తు చేయాల్సి రావడం ఆయన రాజకీయ అవగాహనను ప్రశ్నించుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేగా ఆయన పాలన చేసిన సమయంలో కాంగ్రెస్ పార్టీ ఏ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించిందో కొండేటికి గుర్తులేకుండా పోతే కాంగ్రెస్ పార్టీ తరపున మేమే ఓ వాహనం ఏర్పాటు చేసి నియోజకవర్గంలో ప్రతి ఊరు వాడ తిప్పుతామని నాడు ప్రభుత్వం చేసిన సంక్షేమం అభవృద్దే ఆయనకు సమాధానం చెబుతాయని సత్యనారాయణ, యాకాంతం సవాల్ చేశారు. కొండేటి ఈ సవాల్‌ను స్వీకరించే దమ్ముంటే ముందుకు వచ్చి గ్రామాల్లో పర్యటించిన తర్వాత అభివృద్ధిపై మాట్లాడాలని అన్నారు.

**అనతికాంలోనే రూ.67 కోట్లతో అబివృద్ధి పనులు**

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చిన అనతికాలంలోనే కేఆర్ నాగరాజు గారి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ప్రజా సంక్షేమం , అభివృద్ధి పేర రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ. 67 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసిందని ఎద్దు సత్యనారా యణ, కుల్ల యాకాంతం స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల వారి వివరాలు కావాలంటే బీజేపీ నాయకులకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. అవగాహన లేని వ్యాఖ్య లు చేసి ప్రజల్లో నవ్వుల పాలు కావడమే కాకుండా ప్రజాగ్రహానికి గురి కాకుండా అవగాహనతో మాట్లాడడం నేర్చుకుంటే అందరికి మంచిదని జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ హితవు పలికారు.

## ముప్కాల్ ఎంపీడీఓగా నరేష్ ఆనంద్ బాధ్యత స్వీకారం



**అక్షర విజేత, బాల్కొండ :**

ముప్కాల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బుధవారం ఎన్.నరేష్ ఆనంద్ బాధ్యత స్వీకరించారు. ఆయనకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి షాల్వతో సత్కరించారు. ఎన్.నరేష్ ఆనంద్ గతంలో వేములవాడ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ గా పనిచేసి ముప్కాల్ మండల పరిషత్ కు బదిలీపై రావడం జరిగింది.

## నవ దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**అక్షరవిజేత, దేవరకొండ**

మునుగోడు సీపీఐ మాజీ శాసన సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి బామార్థి కుమార్తె వివాహ మహోత్సవ వేడుకల్లో భాగంగా నేడు హైద్రాబాద్ లోని బొంగుళూరు గేట్ ప్రమిద ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొని,నవ దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మార్నేనికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యువజన కాంగ్రెస్ నాయకులు భాను ప్రసాద్

### మార్నేని దంపతులకు హనుమాన్ రాగి విగ్రహం బహుకరించిన భాను ప్రసాద్



**అక్షర విజేత వర్ధన్నపేట**

టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావును వర్దన్నపేట మండల యువజన కాంగ్రెస్ నాయకులు పత్రి భాను ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్ కలిశారు.బుధవారం టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు జన్మదినం సందర్భంగా ఐనవోలు మండల కేంద్రంలోని మార్నేని స్వగృహంలో వర్దన్నపేట యువజన కాంగ్రెస్ నాయకులు పత్రి భాను ప్రసాద్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్నేని రవిందర్ రావు మధుమతి దంపతులను మర్యాద పూర్వకంగా కలిసి హనుమాన్ రాగి విగ్రహాన్ని బహుకరించి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జోజిరెడ్డి, దాడి యాదగిరి,శ్రీపాద సతీష్,హరీష్ రెడ్డి,రాకేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహ గర్జన పోస్టర్ల ఆవిష్కరణ




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

డిసెంబర్ 1న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే మాలల సింహ గర్జన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘ ఆధ్యక్షులు పులి జైపాల్, ప్రధాన కార్యదర్శి నీలగిరి చందు లు మాట్లాడుతూ మాలల సింహా గర్జన కార్యక్రమానికి ఇంటికి ఒక్కరు తప్పకుండా హాజరై విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ

కార్యక్రమంలో , కోశాధికారి తర్ల రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యక్షులు రాకేష్, సహాయ కార్యదర్శి తర్ల రమేష్, సుశీల్ కుమార్, లక్క రాము, ఎడ్ల పృథ్వి రాజ్, జంగం రాజు, నాయుడు శివ, తదితరులు పాల్గొన్నారు.

# తెయూ లో ఖాళీలను భర్తీ చేయాలి





**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :**

తెలంగాణ యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయాలని, బీఈడీ విద్యార్థులకు హాస్టల్ వసతి సదుపాయం కల్పించాలని పి.డి.ఎస్.యు, టిఎన్ఎస్ఎఫ్, టిజివిపి, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అడ్మిన్, విసీ చాంబర్ ముందు ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు డాక్టర్ పుప్పాల రవి, డాక్టర్ కర్క గణేష్, పేద మధ్యతరగతి విద్యార్థులు తమ ఉన్నత విద్యను అభ్యసించడానికి 2006లో తెలంగాణ యూనివర్సిటీ ఏర్పాటు అయిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విద్యార్థులకు అన్యాయం జరగకుండా యూనివర్సిటీ విద్యార్థులు తమ ఉన్నత చదువులు చదవాలని తెలిపితే ఉన్నత విద్యా మండలి అన్ని యూనివర్సిటీ సంబంధించిన వైస్ ఛాన్సలర్సు మాత్రం ఖాళీ ఉన్న సీట్లు భర్తీ చేయకపోవడం సిగ్గుచేటన్నారు. అదేవిధంగా యూనివర్సిటీలో ర్యాంకు సంపాదించి ఉన్నత చదువుల కొరకై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులకు వసతి గృహాన్ని ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని యూనివర్సిటీలలో ఖాళీ ఉన్న సీట్లను భర్తీ చేయాల్సిందిగా సీటు వచ్చిన ప్రతి విద్యార్థికి హాస్టల్ సదుపాయం కల్పించాల్సిందిగా డిమాండ్ చేశారు. తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యాదగిరిరావు స్పందిస్తూ ఉన్నత విద్య మండలి నుండే ఖాళీ ఉన్న సీట్ల నింపదని మాకు లెటర్ వచ్చిందని తెలపడం బాధాకరమన్నారు. వెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాద్ జిల్లా అధికార పార్టీ నాయకులు ఉన్నత విద్య మండలి స్పందించి ఖాళీ ఉన్న సీట్లను భర్తీ చేయాల్సిందిగా విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీలలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ఫిరంగి నాల అన్యాక్రాంతంపై హైడ్రాకు ఫిర్యాదు విల్లువ



**బుద్వేల్ ఫిరంగి నాల పై హైడ్రా దృష్టి**

**ఫిరంగి నాల పై జోరుగా అక్రమ నిర్మాణాలు**

**ఇంత జరుగుతున్న మున్సిపల్ రెవెన్యూ ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం**

**అక్రమ నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి**

**అక్షర విజేత రాజేంద్రనగర్**

ఫిరంగి నాల అన్యాక్రాంతం పై హైడ్రాకు ఫిర్యాదు వెల్లువ పెరుగుతుంది.ఫిరంగి నాల పై జోరుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ఎవరూ పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ కిస్మాత్ పూర్ మూసి వాగు నుండి గ్రీన్ సిటీ శ్రీకృష్ణదేవరాయ దేవాలయం గేట్ వే స్కూల్ మీదుగా మీరాలం ట్యాంక్ వరకు ఉన్న పూర్వం నాటి ఫిరంగి నాలను కబ్జా చేసి అమాయక ప్రజల కు విక్రయించి సొమ్ము చేసుకుని ప్రజలను మోసం చేసిన ఓ రియాల్టర్ అదే ఫిరంగి నాలకు అనుకొని కొంత స్థలం ఉంది అయితే ఆ స్థలాన్ని వ్యక్తి కొనుగోలు చేసి బిల్డింగ్ నిర్మాణం చేపట్టాడు

వివరాల్లోకి వెళితే బుద్వేల్ నాల అన్యాక్రాంతమవుతుందని స్థానికులు కొందరు గతంలో రాజేంద్రనగర్ తాసిల్దార్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులకు ఫిరంగి నాలాను పరిశీలించి బిల్డింగులు కట్టుకున్న వారికి తూతూ మంత్రంగా నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారు. అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆడ్రాకు స్థానిక ప్రజలు ఫిర్యాదు చేశారు. దీంతో హైడ్రా అధికారులు దృష్టి పెట్టి బుద్వేల్ ఫిరంగి నాలాపై గత ఐదు రోజుల క్రితం హైడ్రా అధికారులు వచ్చి ఫిరంగి నాల పరిశీలించారని ప్రజలకు తెలిసిందే. తాజాగా ఫిరంగి నాలా పై నిర్మిస్తున్న ఇండ్ల నిర్మాణ విషయంలో సర్కిల్ టౌన్ ప్లానింగ్, రెవెన్యూ ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులు స్వీకరించిన అధికారులు ఈజీగా కొట్టి పారేస్తున్నారు.అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అధికారులపై పలు అనుమానాలు కలుగుతున్నయని స్థానిక ప్రజల ఆగ్రహం చేస్తున్నారు. ఇప్పటికైనా నాలపై దృష్టి సాధించి చట్ట రిత్య చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.



# విద్య-విజ్ఞానం-సంస్కారం-క్రమశిక్షణ లు ఉండాలి



**విద్యార్థులకు ఉపదేశించిన శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి**



**అక్షరవిజేత,పాపన్నపేట**

విద్య, విజ్ఞానం, సంస్కారం, క్రమశిక్షణ పద్ధతులు తప్పనిసరిగా ఉండాలని, అలాంటప్పుడే క్రమశిక్షణలో మెలుగుతారని రంగంపేట రంగంపేట పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి విద్యార్థులకు మార్గ నిర్దేశనం చేశారు. విద్యార్థులకు బుధవారం పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో కొప్పోల్ శ్రీ ఉమా సంగమేశ్వర ఆలయం వద్ద శ్రీ మాధవానంద సరస్వతి స్వామి అశ్రమ0లో యూత్ యువ టూరిజం నేషనల్ సర్వీస్ స్కీం ఆధ్వర్యంలో కార్తీక వనబోజనాలు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి విచ్చేశారు. విద్యార్థులకు విద్య, విజ్ఞానం , సంస్కారం, క్రమశిక్షణ గురించి విద్యార్థులకు సూచించారు. సమాజంలో గౌరవంగా బ్రతికి మీకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి అని విద్యార్థులకు తెలిపారు. తదుపరి విద్యార్థులకు ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్ విద్యార్థులకు బహుమతులు అందచేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నర్సిములు, టేక్మాల్ ప్రిన్సిపాల్ సుభాష్ చంద్ర, శంకరంపేట్ ప్రిన్సిపాల్ శోభారాణి, అధ్యాపకులు సంతోష్,ప్రవీణ్ కుమార్ ,సంధ్యారాణి,అధ్యాపకబృందం, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

